మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్







RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 6 విశాఖపట్నం, 7 అక్టోబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: సీఎం



అమరావతి: ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో రాష్ట్రానికి వచ్చే ఆదాయాలు గాడిలో ఉన్నాయని అధికారులు వివరించారు. ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ఆదాయాల ప్రగతి ఆశాజనకంగా ఉందన్నారు. జీఎస్టీ వసూళ్లు సహా.. ఇతర ఆదాయాలు నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. పారదర్శక విధానాలు, నిబంధనలు కచ్చితంగా అమలు చేయడం వల్ల ఆదాయాలు గాడిలో ఉన్నాయని తెలిపారు.

సెప్టెంబరు 2022 వరకూ లక్ష్యం రూ.27,445 కోట్లు కాగా, రూ. 25,928 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. 94.47శాతం లక్ష్యం చేరుకున్నామని చెప్పారు. ఈ కాలంలో దేశ జీఎస్టీ వసూళ్ల సగటు 27.8 శాతం కాగా, ఏపీలో 28.79శాతంగా ఉందని పేర్కొన్నారు. లీకేజీలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ట్యాక్స్ ఇన్ఫర్మేషన్, ఇన్వెస్టిమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు. హెచ్‌ఓడీ కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, దీనికి సంబంధించిన సిబ్బందిని కూడా నియమించామని తెలిపారు.

పన్ను చెల్లింపు దారులకు సులభతర, పారదర్శక విధానాలను అందుబాటులో ఉంచాలి. పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శక, సులభతర విధానాలపై కమిటీని ఏర్పాటు. గ్రామాల్లో మహిళా పోలీసుల నుంచి తప్పనిసరిగా ప్రతిరోజూ నివేదికలు తీసుకోవాలి. బెల్టుషాపుల నిర్వహణ, అక్రమ మద్యం ఘటనలపై నిరంతరం నివేదికలు తెప్పించుకోవాలి. ఈ నివేదికలు ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలి. నాటుసారా తయారీ వృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను వారికి అందుబాటులో తీసుకు రావాలి. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధంచేయాలి.

అక్రమ మద్యం తయారీ, నిరోధంపై గట్టి చర్యలు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఆదాయాలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలో ఐఏఎస్‌అధికారులు కృష్ణబాబు, రజత్ భార్గవ, నీరబ్ కుమార్ ప్రసాద్, గుల్జార్‌లను సభ్యులుగా పెట్టాలి. రెండు వారాల్లోగా ఈ కమిటీ నివేదిక ఇవ్వాలి. రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన సేవలు ఏంటి? వాటివల్ల ఎలాంటి హక్కులు దఖలు పడతాయి? అది ప్రజలకు ఎలా ఉపయోగం అన్నదానిపై అవగాహన కల్పించాలి. అలాగే రిజిస్ట్రేషన్ చేయించుకునేవారికి సులభతర, పారదర్శక విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలగించాలి ఇందులో ప్రొఫెసనల్ ఏజెన్సీల సహాయాన్ని తీసుకోవాలి.

ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఎలా ఉన్నాయి? తదితర అంశాలపై హేతుబద్ధత ఉండేలా చూడాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొఫెషనల్ ఏజెన్సీల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలి. గ్రామ, వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలి. భూములు, ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్టర్ల రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ ఫిర్యాదు నంబరు ఉంచాలన్న సీఎం. ఈ పోస్టర్లను అన్ని కార్యాలయాల్లో

(మిగతా 2లో)

## ఈ బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చాం... వైవీ



**తిరుమల, (అర్ఎన్ఐ):** తిరుమల బ్రహ్మోత్సవాలు వైభవంగా నిన్నటితో ముగిశాయి. గతంలో ఎప్పుడూ ఇవ్వని రీతిలో సామాన్య భక్తులకు నూటికి నూరు పాళ్ళు ప్రాధాన్యత ఇచ్చామని ఆలయ పాలకమండలి అధ్యక్షులు వై వి సుబ్బారెడ్డి చెప్పారు. అన్నమయ్య భవన్లో లో ఈ.ఈ ఎ వి.ధర్మారెడ్డి తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించుటకు సహకరించిన భక్తులు, టీటీడి సిబ్బంది, శ్రీవారి సేవకులు,పోలీస్ మరియు మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

సామాన్య భక్తులకు దర్శనం కి ప్రాధాన్యత ఇచ్చేందుకు విఐపి బ్రేక్, శ్రీవాణి, రు.300 ప్రత్యేక దర్శనం టికెట్లను బ్రహ్మోత్సవాలు జరిగిన సెప్టెంబర్ 27 నుండి ముగింపు రోజైన బుధవారం 5వ తేదీ వరకు రద్దు చేయటం జరిగిందన్నారు.ఈ సందర్భంగా 24 లక్షల 89 వేల లడ్డూ ప్రసాదాలను అందచెయ్యటం జరిగిందని, హుండీల ద్వారా 20 కోట్ల 43 లక్షలు వచ్చినట్లు తెలిపారు.అలాగే 20 లక్షల 99 వేల భోజనాలు, అల్పాహారం భక్తులకు అందించటం జరిగిందని ఒక్క గరుడ వాహన సేవ ఒక్క రోజునే 7లక్షల 87 వేల మంది భక్తులకు గాను మూడు.లక్షల మందికి కాఫీ,టీ,రెండు లక్షలమంది కి మజ్జిగ. ప్యాకెట్లు, మంచినీటి పాకెట్లు అందజేసినట్లు సుబ్బారెడ్డి తెలిపారు.శ్రీవారి ఆలయ ముఖ్య ప్రదేశాల్లోనూ,రెస్ట్ హౌసెస్ లవద్ద 35 టన్నుల పూవులతో అలంకరణ చెయ్యటం తో పాటు కాశ్మీర్ నుండి తెప్పించిన కుంకుమపువ్వు తో తయారు చేసిన దండలను కిరీటాన్ని శ్రీవారి స్నపన తిరుమంజనం సందర్భంగా మొట్టమొదటి సారి అలంకరించడం జరిగిందని వివరించారు.

టీ టీ డీ కి చెందిన ఎస్‌విబిసి చానెల్ ద్వారా బహ్మోత్సవాలు జరిగిన రోజుల్లో షుమారు 57గంటలు అన్ని కార్యక్రమాలను తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ భాషల్లో వున్న ఎస్‌విబిసి చానెళ్ళద్వరా అయా భాషల్లో నిష్ణాతులైన పందితుల వ్యాఖ్యానాలు లైవ్ టెలికాస్ట్ చెయ్యటం జరిగిందన్నారు.

ఈ రోజుల్లో తిరుపతి తిరుమల మధ్య 12638 ట్రిప్పులు ద్వారా మూడు లక్షల నలభై ఏడు వేలమందిని తరలించగా,తిరుమల.తిరువతి.లా మధ్య 12 835 ట్రిప్పులు ద్వారా 4.47. లక్షల మందిని తరలించినట్లు చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన 3750 మంది శ్రీ వారి సేవకుల సేవలు వినియోగించుకోవడం జరిగిందని, అలాగే ప్రతి నిత్యం ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో 91 బృందాల కి చెందిన 2906 మంది కళాకారులు తిరుమలలో, తిరుపతి, వాహన సేవలు ముందు ప్రదర్శనలిచ్చారు.

అనేక దూరప్రాంతాలకు చెందిన భక్తులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు 45మంది వైద్యులు, 60మంది పారామెడికల్ సిబ్బందిని,12 అంబులెన్స్ లను ఏర్పాటు చెయ్యటం జరిగింది, ఈ ఉత్సవాల రోజుల్లో 41 వేలమందికి ఉచిత వైద్యాన్ని అందజేసినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. ఇంకా మీడియా సెంటర్,ఫొటో ఎక్సిబిషన్ ఏర్పాటు తో పాటు అనే విభాగాలకు చెందిన సిబ్బంది విధినిర్వహణలో అంకిత భావం చూపినట్లు తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో బోర్డ్ సభ్యులు మధుసూధన్ యాదవ్, వేమిరెడ్డి. ప్రశాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన టోగో దేశ విద్యశాఖ మంత్రి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఆఫ్రికా ఖండంలోని టోగో దేశ విద్య, పరిశోధన శాఖ మంత్రి డాక్టర్ వటేబా సందర్శించారు. ముందుగా ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్, ఫార్మశీ కళాశాల తదితర విభాగాలను సందర్శించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విద్య, పరిశోధన సంబంధ భాగస్వామ్యం దిశగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టోగో దేశ విద్య శాఖ మంత్రి డాక్టర్ వటేబా మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యా లయంతో త్వరలో అవగాహన ఒప్పందం చేసుకుంటామన్నారు. సైన్స్, ఇంజనీరింగ్, స్పేస్ రీసెర్చ్, అగ్రికల్చర్, ఎన్విరాన్‌మెంట్ తదితర రంగాలలో కలసి పని చేస్తామన్నారు. రెండు దేశాల విశ్వవిద్యాలయాల మధ్య జ్ఞానాన్ని పరస్పరం మార్పు చేసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా టోగో దేశం నుంచి భారత్‌కు వచ్చే విద్యార్థుల సంఖ్యను, ప్రధానంగా ఏయూకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంపుదల చేస్తామన్నారు. భారత్ మంచి సహృదయత కలిగిన దేశమని, తమ దేశంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మెషీన్ లెర్నింగ్, ఐఓటి, టెక్ సంబంధిత రంగాలలో కలసి పనిచేస్తామన్నారు. ఎంటర్‌ప్యూనర్ రంగంలో వారికి అవసరమై న సహకారాన్ని ఏయూ అందిస్తుందన్నారు. అంతర్జాతీయంగా విద్య, వైద్య, పర్యావరణ, ఇంధన సంబంధ అంశాలపై కలసి పనిచేస్తామన్నారు. వైద్యరంగంలో నిపుణులైన డాక్టర్ వటేబాను ఏయూ హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో గౌరవ ఆచార్యునిగా

(మిగతా 2లో)

## శాస్త్ర, సాంకేతిక రంగాల్లో బహుముఖ ప్రగతి




**విజయనగరం:** శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన దేశం బహుముఖ ప్రగతి సాధిస్తోందని, ఇతర దేశాలతో పోటీ పడేవిధంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకెళ్తోందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యానారాయణ పేర్కొన్నారు. భావితరాలకు, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో రకాల ప్రయోగాలు చేసి అనూహ్యరీతిలో ఫలితాలు నమోదు చేసిందని ఉద్ఘాటించారు. దానిలో భాగంగానే ఈ రోజు ఎన్నో రకాల విపత్తుల నుంచి ప్రాణ నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోగలగుతున్నామని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించగలుగుతున్నామని గుర్తు చేశారు. ప్రపంచ రోదసీ వీక్ లో భాగంగా శ్రీహరికోటలోని షార్, విజయ నగరంలోని సీతం కళాశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన వైజ్ఞానికి ప్రదర్శనను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో మాట్లాడారు.

శాస్త్ర, సాంకేతిర రంగాల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల ఫలితంగా సామాన్య ప్రజలకు ఎన్నో రకాల సేవలను సులభంగా అందించగలుగుతున్నామని పేర్కొన్నారు. తుఫాన్లు, భూకంపాల వంటి ప్రకృతి విపత్తులు సంభవించే సమయంలో ముందుగా సమాచారం తెలుసుకొని తగిన నష్ట నివారణ చర్యలు చేపట్టగలుగుతున్నా మని గుర్తు చేశారు. భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధించింది అనడానికి మంగళ యాన్ ప్రాజెక్టే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. నాసాకు ధీటుగా ఇస్రో తన కార్యకలాపాలను నిర్వహిస్తోందని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రయోజనాత్మక ప్రయోగాలను చేపడుతోందని అన్నారు. మన రాష్ట్రంలోని శ్రీ హరికోటలో ఉన్న షార్ కేంద్రం ఎన్నో ప్రయోగాలకు వేదికగా నిలిచి దేశంలోనే ప్రత్యేకమైన గుర్తింపు సాధించుకొని మన ఉనికిని చాటుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రోజు సీతం కళాశాల వేదికగా ప్రారంభించిన వైజ్ఞానికి ప్రదర్శన 6 నుంచి 8వ తేదీ వరకు ఉంటుందని విద్యార్థులందరూ విచ్చేసి ప్రదర్శనలను తిలకించాలని, స్వీయ అనుభవాన్ని పెంపొందించుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులు వచ్చే విధంగా డీఈవో, ఎస్.ఎస్.ఎ. పీవో బాధ్యతలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

**ఆకట్టుకుంటున్న వైజ్ఞానికి ప్రదర్శన**

జి.ఎస్.ఎల్.వి., పి.ఎస్.ఎల్.వి. శాటిలైట్ పరికరాల ఉపయోగం, స్పెక్ట్రమ్ విధానం, శాస్త, సాంకేతిక పరిశోధన విశేషాలు తదితర అంశాలను మేళవిస్తూ స్థానిక సీతం కళాశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానికి ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన, షార్ కేంద్రం చేసిన ప్రయోగాలను ప్రదర్శనలో ఉంచారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించేందుకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా షార్ అధికారులకు మంత్రి చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులకు, అధ్యాపకులకు శ్రీహరికోటలోని షార్ కేంద్రాన్ని సందర్శించే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా షార్ అధికారులకు మంత్రి సూచించారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీ, సీతం కళాశాల కార్యదర్శి బొత్స ఝాన్సీలక్ష్మి, షార్ ప్రతినిధులు ఎ. ప్రసాదరావు, జి. అప్పన్న, సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు,

(మిగతా 2లో)

## మరో మూడు రోజులు వర్షాలు



**వాతావరణ విశేషాలు:-** కోస్తా ఆంధ్ర ప్రదేశ్ & పరిసర ప్రాంతాలపై గల ఉపరితల అవర్తనము ఇప్పుడు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తు వరకు విస్తరించి దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ % డ% పరిసరాల్లో ఉండి కొనసాగుతున్నది .

ఈ ద్రోణి ఇప్పుడు దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ & పొరుగు ప్రాంతాల మీదుగా ఉపరితల ఆవర్తనం నుండి తెలంగాణ, విదర్భ & పశ్చిమ మధ్యప్రదేశ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ వరకు ఉత్తరప్రదేశ్ మధ్య ప్రాంతాల వరకు విస్తరించి ఉంది.

రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు :-

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %డ% యానాం :

**ఈరోజు ,రేపు మరియు ఎల్లుండి** :- తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-

**ఈ రోజు:-** తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

**రేపు మరియు ఎల్లుండి:-** తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది .

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

రాయలసీమ :-

**ఈరోజు** :- తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది.

భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

**రేపు:-** తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే

(మిగతా 2లో)

## ఈ నెల 17న అనకాపల్లి మెడికల్ కాలేజ్ ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 17వ తేదీన నర్సీపట్నం నియోజవర్గం మాకవరపాలెం సమీపంలో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి తెలిపారు. ఎంపీ సత్యవతి తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైద్యురాలిగా తన నియోజకవర్గంలో వైద్య కళాశాల ఏర్పాటు కావడం తనకు చాలా ఆనందం కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికే 52 ఎకరాల భూసేకరణ రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు టెండర్లు కూడా పూర్తి అయ్యే అని 2024 లో నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. ప్రజారోగ్యం పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారన్నారు. అలాగే నేషనల్ హైవే రాజమండ్రి దివాన్ చెరువు నుండి అనకాపల్లి వరకు సిక్స్ లైన్స్ రోడ్డు నిర్మాణంకు గ్రీన్ సిగ్నల్ లభించిందని ఆమె వెల్లడించారు. 20 వేల కోట్ల ప్రాజెక్టు అయినా దీనికి సంబంధించిన డిజైన్ ఖరారు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణ విషయమై అన్ని వర్గాల వారితో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలు తీసుకుంటామన్నారు. అనకాపల్లి నుండి ఆనందపురం రోడ్డు నిర్మాణం ఇప్పటికే శర వేగంగా ఇంకా సాగుతుందని, ఈ సిక్స్ లైన్స్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ఆనందపురం రోడ్డుకు అనుసంధానం

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: సీఎం

ఉంచాలి. గనులు, ఖనిజాల నుంచి గతేడాది సెప్టెంబరు వరకూ రూ.1,174 కోట్ల ఆదాయం కాగా, ఈ ఏడాది సెప్టెంబరు వరకూ రూ.1400 కోట్లు ఆదాయం. మొత్తం ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి 43శాతం పెరుగుదల ఉంటుందని అంచనాగా అధికారులు తెలిపారు.

మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందినవారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలి. దీనివల్ల ఆదాయాలు పెరుగుతాయి. ఆపరేషన్‌లో లేనివాటిపై దృష్టిపెట్టి, లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. మైనింగ్ ఆపరేషన్ చేయకపోవడానికి కారణం ఏంటి? వారికున్న ఇబ్బందులు ఏంటి? వారికి చేదోడుగా ఎలా నిలవాలి. తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఒక మార్గదర్శక ప్రణాళిక రూపొందించుకోవాలి. ప్రతినెలా కూడా సమగ్ర సమీక్ష జరిపి, ఆదాయాలు వృద్ధి చెందేలా తగిన చర్యలు తీసుకోవాలి. లక్ష్యాలను చేరుకుంటున్నామా? లేదా? అన్నదానిపై నిరంతరం సమీక్ష చేయాలి. ఇతర రాష్ట్రాలతో పోల్చితే సానుకూల పరిస్థితులను సృష్టించుకోవడం ద్వారా... రవాణా శాఖలో ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకోవాలి. కేవలం పన్నులు పెంచడమే దీనికి పరిష్కారం కాదని, వినూత్న ఆలోచనలు చేయాలి. పక్కరాష్ట్రాలతో పోలిస్తే.. వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్థితులు రాష్ట్రంలో ఉండేలా ఆలోచనలు చేయాలి. ప్రభుత్వం నుంచి డబ్బు తీసుకుని డీలర్లు వాహనాలు ఇవ్వని ఘటనలు వెలుగు చూశాయి. దీనిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి (ఎక్సైజ్ శాఖ ) కె నారాయణస్వామి, విద్యుత్, అటవీ పర్యావరణ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, అటవీపర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, ఎక్సైజ్ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వై మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, కమర్షియల్ టాక్స్ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఏయూను సందర్శించిన టోగో దేశ విద్యశాఖ మంత్రి

నియమించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులను పరస్పరం మార్పిడి చేసుకోవడం పై చర్చించామన్నారు. వీటిపై త్వరలో ఒక ఎంఓయూ చేసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, టోగో దేశ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ తరపున డాక్టర్ పటేబాను సత్కరించారు.

## శాస్త్ర, సాంకేతిక రంగాల్లో బహుముఖ ప్రగతి

ప్రిన్సిపాల్ డి.వి. రమణమూర్తి, డీఈవో వెంకటేశ్వరరావు, ఎస్.ఎస్.ఎ. పీవో స్వామినాయుడు, డిప్యూటీ డీఈవోలు, కళాశాల అధ్యాపకలు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న అనకాపల్లి మెడికల్ కాలేజ్ ప్రారంభం

జరుగుతుందని ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ఆమె తెలిపారు. స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రానికి పి ఎం ఎఫ్ ఎం ఈ స్కీన్ కింద మూడు కోట్ల 73 లక్షల 77 వేల రూపాయలు మంజూర అయిందని ఆమె తెలిపారు. ఈ మొత్తం తో బెల్లం ఉత్పత్తులు, చిరుధాన్యాలు పనస అభివృద్ధి , పరిశోధనలు జరుగుతాయి అన్నారు.

## మరో మూడు రోజులు వర్షాలు

అవకాశం ఉంది.

**ఎల్లుండి** :- తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది.

భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

# లక్ష్యాలు పూర్తి చేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ అభివృద్ధి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది పంచాయతీ రాజ్ అన్నారు. గురువారం గ్రామ పంచాయితీ భవనాలు, హెల్త్ క్లినిక్ లు, రైతు భరోసా కేంద్రాలు, ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ గ్రామాలు, జలజీవన్ మిషన్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ క్రింద గ్రామాల్లో ఇంటింటికీ మంచి నీరు అందించే కార్యక్రమంలో టెండర్ ప్రక్రియ కానివాటిని పూర్తి చేసి పనులు త్వరగా ప్రారంభించాలని సూచించారు. నెలవారీ టాప్ కనెక్షన్ల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటేషనరి కాంప్లెక్స్ లు లక్ష్యం మేర నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు.

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ కొండ శిఖర ప్రాంతంలో అభివృద్ధి భవన నిర్మాణాలకు వ్యయ భారం ఉన్నందున అంచనా విలువను పెంచాలని కోరారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె. రామచంద్రరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై. సత్యం నాయుడు, జిల్లా గ్రామీణ సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర్, పంచాయతీరాజ్ అధికారి ఎమ్.వి. జి. కృష్ణాజి, జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి శాంతిస్వర్, తదితరులు పాల్గొన్నారు.

## లాసన్స్ బే కాలనీ లో ఇండసిండ్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లాసన్స్ బే కాలనీ లో ఇండసిండ్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, నూతన బ్రాంచ్ ను పలువురు బ్యాంక్ ప్రతినిధులతో ప్రారంభించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజలకు చేరువలో వుండే విధంగా , కరెంట్ సేవింగ్స్ అకౌంట్స్ , లోన్ ప్రొడక్ట్స్ తో పాటు బ్యాంకింగ్ రంగంలో గల పలు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారని బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా, నూతన సాంకేతిక తో కూడిన టెక్నాలజీ వైపు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని , కనుక కస్టమర్స్ మరిన్ని సేవలు కల్పిన దిశగా ప్రయత్నించాలని అన్నారు. కార్యక్రమంలో పెద్దలు ujm రావు, రాజేష్ తివారీ, అభిజిత్, సౌమిత్ర సేన్ , సత్యనారాయణ గారు, శ్రీమతి విజయలక్ష్మి గారు పాల్గొన్నారు..

## వాసవి క్లబ్ గవర్నర్ పదవికి కందుల నామినేషన్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ వాసవి క్లబ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా విశాఖ డిస్టిక్ వాసవి క్లబ్స్ నూతన గవర్నర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు విశాఖ సెంచురియాన్ క్లబ్ వద్ద నుండి భారీ ర్యాలీ గా బయలుదేరి ఆర్ కె బీచ్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు అనంతరం

విశాఖజిల్లా వాసవి ఎలక్షన్ అధికారి మద్ది జగన్మోహన్ కి విశాఖ వాసవి క్లబ్ గవర్నర్ అభ్యర్థిగా జివిఎంసి కార్పొరేటర్ కందుల నాగరాజు నామినేషన్ పత్రాలను ప్రస్తుత ఉపాధ్యక్షులు, ట్రెజరర్, మరియు మెంబర్లు అందరూ కలిసి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. విశాఖలో అన్ని వైశ్య సంఘాలు కందుల నాగరాజు గవర్నర్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మద్ది జగన్మోహన్ మాట్లాడుతూ , వాసవి క్లబ్ పరిధిలో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం గవర్నర్ ఎంపిక లో భాగంగా 2023 సంవత్సరానికి గాను ఎన్నికల ప్రక్రియ ఈరోజు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లోపాస్ట్ జిల్లా గవర్నర్ సునీతాదేవి, వి గుప్తా, కమల శ్రీ, చందన, నళిని, బంగారు శెట్టి, రమ, వరిగల పండు, తదితర జిల్లా నాయకులుక్లబ్ పి ఎస్ టి లు, వాసవి క్లబ్ విశాఖపట్నం జనరల్ సెక్రటరీ సూర్య ప్రకాష్ తదితర మెంబెర్స్ హాజరు అయ్యారు.

## వివేకానంద ఆశ్రమంలో అన్నదానం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇక్కడ పాత పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న శ్రీ వివేకానంద అనాథ వృద్ధాశ్రమంలో దుర్గాదేవి మహెూత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.. ఈ నేపథ్యంలోనే ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం దుర్గామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.

అయ్యా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయజర్నలిస్ట్ ల సంఘము ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ

అన్నదానం పరమపవిత్రం అన్నారు.. దానాల్లో కెళ్ళ అన్నదానం, వస్త్రదానం మించింది లేదన్నారు

అందువల్ల తాను ప్రతి ఏటా వివేకానంద ఆశ్రమానికి తన వంతు విరాళం అందజేస్తున్నట్లు చెప్పారు.. గతంలో కొన్ని మంచాలతో పాటు అనేక వస్తు సామగ్రికి తన సాయం అందించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా శ్రీనుబాబు చేతుల మీదుగా అన్నదానం, వస్త్ర దానం కార్యక్రమం చేపట్టారు.. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.. తొలుత దుర్గా దేవి అమ్మవారు కి వీరంతా కలిసి పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ వంశీచే ఎండాడలో ఆన్‌లైన్ ఫిజియో కేర్ ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు ఎండడా లో అలైన్ ఫిజియో కేర్, క్లినిక్ మరియు ఫార్మసీని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ గారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో, అత్యాధునిక సాంకేతికతో కూడిన లాబ్ , 24 గంటలు అందుబాటులో ఫార్మసీ సౌకర్యం తో ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలకు అందుబాటులో, సేవా దృక్పథంతో మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ కార్పొరేటర్ నొడగల అప్పారావు గారు, వైసీపీ సీనియర్ నాయకులు , శ్రీనివాస్ రెడ్డి గారు, రామ్మోహన్ గారు, డాక్టర్ పల్లవి గారు, డాక్టర్ రమేష్ గారు , పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏపీలో భారీగా అటవీ భూముల కబ్జా

ఏపీలో అటవీభూముల కబ్జాపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. అటవీభూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వివాదాస్పదంగా ఉన్న 10వేల ఎకరాలపై ఇప్పటికే విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. అటవీ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే కొనసాగుతోందని, సమగ్ర భూసర్వే ద్వారా భూముల యాజమాన్య హక్కుల నిర్ధారణ చేస్తామని ఆయన వెల్లడించారు. కబ్జాకు గురైన అటవీభూములు తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అటవీభూములపై కన్నేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న భూహక్కు-భూరక్ష సర్వే ద్వారా ప్రతి ఎకరంకు నిర్దిష్టమైన సమాచారంతో యాజమాన్య హక్కులను గుర్తించే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని అటవీప్రాంతాలకు సరిహద్దుగా ఉన్న గ్రామాల్లో అటవీభూములను కబ్జా చేసి, తప్పుడు పట్టాలు సృష్టించి భూములను తమ ఆధీనంలో ఉంచుకున్నారనే ఫిర్యాదులపై ఇప్పటికే ప్రభుత్వం దర్యాప్తు జరుపుతోందన్నారు. దాదాపు పదివేల ఎకరాలకు సంబంధించి ఈ వివాదాలు ఉన్నాయని, వాటిపై అటవీ, రెవెన్యూ అధికారుల సంయుక్త సర్వే జరుగుతోందన్నారు.

దొంగపట్టాలతో ఎవరైనా అటవీభూములను తమ ఆధీనంలో పెట్టుకుని వాటిల్లో పంటలు పండించుకుంటున్నా వదిలిపెట్టేది లేదని, జాయింట్ సర్వేలో పూర్తి వివరాలు వెలుగుచూస్తాయని పెద్దిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో సైతం శాటిలైట్ ఇమేజింగ్, అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో ఎవరైనా సరే సులువుగా అర్థం చేసుకునే విధంగా భూముల వివరాలను నమోదు చేస్తున్నారని తెలిపారు

పంచాంగం

శుక్రవారం 7-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : ద్వాదశి ఉ. 07.27
నక్షత్రం : శతభిషం సా. 06.19
వర్జ్యం : రా.12.24 ల 01.55 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


## పైడితల్లి ఉత్సవాలకు అశోకగజపతి రాజుకు ఆహ్వానం



విజయనగరం: మాజీ కేంద్రమంత్రి, మాన్సాస్ ఛైర్మెన్ పూసపాటి అశోకగజపతి రాజుకు, విజయనగరం ఉత్సవాల ఆహ్వాన పత్రికను, ఆర్డీవో సూర్యకళ అందజేశారు. గురువారం అశోక్ బంగ్లాలో ఆహ్వాన పత్రికను అందించి, విజయనగరం ఉత్సవాల్లో పాల్గొనాలని, అశోకగజపతి రాజును కోరారు. అశోకగజపతి రాజు ధన్యవాదాలు చెప్పారు. తాను 11వ తేది మంగళవారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో, చదురగుడికి వచ్చి, పైడితల్లి అమ్మవారిని దర్శించు కుంటానని అశోక్ తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి అలంకరణలో కనకదుర్గమ్మ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం శతకం పట్టు వద్ద వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారు బుధవారం రాత్రి శ్రీ వేంకటేశ్వర స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కొండల రాయుడు వెంకటేశ్వర స్వామి వారిని తిలకించేందుకు భక్తుల తాకిడితో గురువారం మధ్యాహ్న వరకు ఆలయం కిటకిట లాడింది. ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రమణ, ఆలయ నిర్వహకుడు కాండ్రేగుల నాయుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ కమిటీ సభ్యులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

## కాకినాడలో ఘనంగా దుర్గా నిమజ్జనం, శోభాయాత్ర

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** విజయదశమి వేడుకలు పూర్తయిన సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో దుర్గా విగ్రహాల నిమజ్జనం వేడుకగా జరిగింది. వర్షం ప్రభావం వున్నప్పటికీ కార్యక్రమాలు పూర్తి చేశారు. దుమ్ముల పేట రాజీవ్ గృహకల్ప డైరీ ఫారం సెంటర్ డాల్ఫిన్ కోలనీ సాంబమూర్తి నగర్ ఫ్లైఓవర్ అచ్యుతాపురం గోకులం బ్యాంకు పేట రేచర్ల పేట శంతనపురి కాలనీ శశికాంత్ నగర్ ద్వారకా నగర్ కొండయ్యపాలెం గాంధీనగర్ మార్కెట్ ఏటిమోగ గొల్లపేట కచేరీ పేట వార్ఫ్ రోడ్డు నాగరాజు పేట పద్మనాభ నగర్ ప్రాంతాల్లో దశమి వేడుకలు జరిగాయి. బీచ్ రోడ్ సముద్ర తీరంలో దుర్గా విగ్రహాలు ఎక్కువగా నిమజ్జనానికి తరలి వెళ్లాయి. ఉప్పుటేరు కళింగలు ప్రాంతాల్లో కొందరు దుర్గా విగ్రహాలను నిమజ్జనం చేశారు. రాజీవ్ గృహ కల్ప ముఖద్వారం వద్ద 14వ విజయకనకదుర్గ ఉత్సవాల ముగింపు మేరకు వర్షాన్ని లెక్క చేయకుండా 108 కలశాలతో నిర్వహించిన శోభాయాత్ర అలరించింది. భోగిగణపతి పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణ రాజు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ దశమి వేడుకలు హైందవసం స్కృతికి వేదికగా నిలిచే సంప్రదాయమన్నారు. మద్యపానం చేసిన వారు పాల్గొనకుండా క్రమశిక్షణతో కట్టడి చేసి దుర్గామాత విగ్రహ నిమజ్జనం చేయడం అత్యంత అభినంద నీయమన్నారు.




విశాఖ సమాచారమ్
శుక్రవారం 7-10-2022

# కుటుంబ వ్యవస్థ కనుమరుగు ?

అతి తొందరలోనే కుటుంబ వ్యవస్థ పూర్తిగా కూలిపోతుంది.

ఈ రోజుల్లో ఎవ్వరూ ఫ్యామిలీ అంటే ఇష్ట పడటం లేదు.ఫ్యామిలీ అంటే ఇష్టం లేకున్నా ఏదో తూ తూ మంత్రంగా ఇష్టం అన్నట్టు నటిస్తున్నారు.

నిజానికి మనుష్యులు అంటేనే జనాలకు అలెర్జీ పుడుతుంది. దగ్గరి వారు అంటే నచ్చడమే లేదు.

కుటుంబ వ్యవస్థ కూలిపోవడానికి కారణాలు:

1.అతి తెలివి,

2.చిన్న తప్పును కూడా భరించే శక్తి ,సహనం లేకపోవడం,

3.అందరూ సమానమే అనే వింత భావన పెరగటం ( డెమాక్రసి).

4.పెద్దలూ, పిల్లలూ అందరూ కూర్చొని మాట్లాడుకొనక పోవడం.

5.ఎంతసేపూ ఎంటర్ టైన్ మెంట్ ప్రోగ్రాంలలో మునిగి పోవడం. ఎక్కడో ఉన్న సినిమా నటులు ఈ రోజు ఉదయం ఏమి చేశారో చెప్ప గలుగుతున్నారు. కానీ,ఇంట్లో వారు ఎప్పుడు ఏమి చేస్తున్నారో చెప్పలేని దుస్థితి వచ్చేసింది.

6.చిన్న దానికీ అలిగి దగ్గరి వారికి కూడా దూరం జరుగుతున్నారు.

7.ఎవరో ఒకరి నోటి దురుసు తనం కుటుంబం మొత్తం చిన్నా భిన్నం కావడానికి కారణం అవుతుంది.

8.ఆర్థిక సమస్యల వల్ల ఇంటి పెద్దలు సరిగ్గా, దృఢంగా,బలంగా మేనేజ్ చేయలేకపోవడం కూడా ఒక కారణం.

9.ఇంట్లో భార్యా భర్తలు (తల్లి దండ్రులు) చీటికి మాటికి తగాదా పడుతూ ఉంటే ఇంటిల్లి పాది ఏదో దిగులుతో ఉంటున్నారు.

అన్ని ఫ్యామిలీలల్లో గొడవలు, కొట్లాటలు చూసి ఫ్యామిలీ అంటే జడుసు కుంటున్నారు. అన్యోన్యంగా,ప్రేమతో, అవగాహనతో ఉన్న ఫ్యామిలీస్ కనబడక పోవడంతో ఆ వ్యవస్థ పై నమ్మకం పోయింది.

అందుకే యువత పెళ్ళిళ్ళు చేసుకోవడం లేదు. 31దాటినా పెళ్లి ముచ్చట ఎత్తడమే లేదు.గత 30,40 ఏళ్ళల్లో మనస్పర్థలు, గొడవలతో విసిగి వేసారిన జనం అలాంటి వ్యవస్థ వద్దు బాబోయ్ అని తమ పిల్లలకు నేరుగానే చెబుతున్నారు.

10.ఆర్థిక అవసరాలు, వ్యత్యాసాలు, పోల్చుకోవడం తదితర కారణాల వల్ల కూడా కుటుంబ వ్యవస్థ నిలబడ లేకుండా పోతుంది.

11.మనుష్యులు అంటేనే విలువ లేదు.మనిషికి మరో మనిషి అంటే బోర్ వచ్చేసింది.అధిక జనాభా, సుఖలాలస,సుఖాలకు అడ్డు వచ్చిన వారిని అంతమొందించే తెంపరితనం కూడా వచ్చింది.

12.మధ్య వర్తిత్వం వహించే పెద్దలు లేకుండా అయ్యారు.దీంతో ఎవ్వరిష్టం వారిదే అయ్యింది.

13.కుటుంబ నిర్వహణ ఒక కళ.ఆ కళ అందరికీ లేకపోవడం వల్ల కూడా వ్యవస్థ అతలాకుతలం కావడానికి కారణం అవుతుంది.

14.మానవ ప్రవర్తనపై కనీస అవగాహన లేని దుస్థితి వచ్చింది. మొరటుగా ప్రవర్తిస్తున్నారు.

నేను నా భార్య/ భర్త అనే సిద్దాంతం పోయి "నేనే నేను "" నేను నేనే"

పాలసీ వచ్చింది. పిల్లలకు పెళ్లి కాగానే వేరు పడేయటం ఆచారమైనది. ఇంట్లో ఉంచు కోవాలంటే భయ పడుతున్నారు. అంత్య నిష్టూరంగా కన్నా ఆది నిష్టూరం మేలు అంటున్నారు.

కుటుంబ విలువలు,కట్టు బాట్లు ఇక ఉండవు. ఎవ్వడిష్టం వాడిదే అయ్యే రోజులు అప్పుడే వచ్చినవి.అన్నా దమ్ములు,అక్కా చెల్లెళ్ళు, అన్నా చెల్లెళ్ల,అక్కా తమ్ముళ్ళ,భార్యా భర్తల మధ్య బలమైన బంధాలు ఇప్పుడు లేనే లేవు.

సమస్త మానవ సంబంధాల కథ ఫినిష్ అయ్యింది.ఇక్కడ అన్ని సంబంధాలు ఆర్థిక సంబంధాలే.ప్రస్తుతం నడుస్తుందంతా ఒక షో, ఒక నాటకం.ఈ షో కూడా ఇంకొన్నాళ్ళకి పూర్తిగా ఉండకుండా పోతుంది. ఇంకా పచ్చిగా అవుతారు. దీనికి అందరూ అతీతులే. ఇక్కడ ఎవ్వరూ శ్రీ రామచంద్రులు లేరు. ఎక్కడా సీతమ్మలు లేరు. ఉన్నవారంతా అటు ఇటు గానీ వింత జాతి. ఇది ఇంతే.అది అంతే. ఎవ్వరూ ఏమీ చేయ లేరు.

ఇదంతా ఊరికే అనుకోవడం తప్ప మనం మాత్రం మారం కదా?

**సేకరణ** : వీటిని అధిగమిస్తూ మన వంతు కృషి చేసి సమాజానికి ఆదర్శం గ నిలుద్దము....మరియు కుటుంబ వ్యవస్థను కాపాడు కుందాము....మరి మీరు మీ వంతు కృషి చేస్తారుగా.

# విశాఖ భూ కుంభకోణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో పలు భూకంప కోణాలు వెలుగు చూస్తున్నాయి. అధికారాన్ని ఉపయోగించు కొని కొందరు అక్రమార్కులు వేలకోట్ల రూపాయల భూములను కొల్లగొడుతున్నారు. ప్రభుత్వం ఈ భూదందాలపై సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించి, భూములను కాపాడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం ఉదయం పిఠాపురం కాలనీలో ఉన్న సిపిఎం జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించి వెల్లండిరచారు. ఈ ప్రెస్‌మీట్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు డా?బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి. కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ..

దసపల్లా భూములు : సర్వే నంబరు 1196, 1197, 1027, 1028లోని సుమారు 15 ఎకరాల దసపల్లా భూములపై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ భూముల విలువ సుమారు 2000 కోట్లు. 2001లో సర్వే శాఖ ఈ భూములను 22ఎ నిషేధిత జాబితాలో చేర్చింది. 657 జీవోను జారీ చేసింది. ఈ భూములను కాజేయడానికి అక్రమార్కులు దీర్ఘకాలంగా ప్రయత్నిస్తున్నారు. ఈ భూములను కాపాడటానికి ప్రభుత్వాలు చట్టపరంగా చిత్తశుద్ధితో కృషి చేయలేదు. కోర్టు తీర్పులు పేరుతో ఈ భూములను అక్రమార్కులకు కట్టబెట్టేపని చేస్తున్నది. చట్టబద్ధంగానే ప్రభుత్వం వ్యవహరిస్తోందని వైసిపి నేత విజయసాయిరెడ్డి అంటున్నారు. మీ సొంత భూములు అయితే ఇలాగే వ్యవహరిస్తారా! ప్రభుత్వం ఇప్పటికైనా ఈ భూములను స్వాధీనం చేసుకోవడానికి కావలసిన అన్ని మార్గాలను అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

దబ్బంద గ్రామ భూములు : విశాఖ జిల్లా అనంతపురం మండలం, దబ్బంద గ్రామం సర్వేనెంబర్ 23లో 1970వ దశకంలో 120 మంది పేదలకు 80 ఎకరాల సాగు కోసం భూమిని కేటాయించింది. 2015లో ప్రభుత్వం టిడ్కో ఇళ్ల కోసం దళితులు, గిరిజనులైన వీరినుండి ల్యాండ్ పూలింగ్ చేసింది. వీటిలో 66 ఎకరాల్లో టిడ్కో ఇల్లు నిర్మించారు. మిగతా 14 ఎకరాలు "గాంధీ రెడ్డి" అనే బడావ్యక్తి స్వాధీనం చేసుకొని తోటలు వేసుకొని అనుభవిస్తున్నాడు. వీటితోపాటు సర్వేనెంబర్ 10లో గల నరసింహచెరువును ఆక్రమించి సుమారు 6.8 ఎకరాల్లో జీడి, మామిడి, కొబ్బరి తోటలు వేశాడు. పేదలు విజ్ఞప్తులు బుట్టదాకలు అయ్యాయి. ప్రభుత్వం ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.

రుషికొండ ప్రాంతం సర్వేనెంబరు 29/1లో 4.97 ఎకరాల ప్రభుత్వ భూమి చెన్నాదాస్ అనే భూదాసుడి అక్రమంలో ఉందని పత్రికల కథనం. కోట్ల విలువైన ఈ భూమి ప్రభుత్వానికి చెందినవని స్థానిక రెవెన్యూ అధికారులు ధృవీకరించిన చర్యలు లేవు. సర్వే నెంబరు 29/2 లోను సుమారు మూడు ఎకరాల బడా వ్యక్తుల ఆక్రమణలున్నాయి.

రుషికొండ స్వర్ణభారతినగర్ సర్వే నెంబరు 17/1, 2, 5 లో ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈ.డబ్ల్యూ.ఎస్) 60 చదరపు గజాలు చొప్పున 400 మందికి పట్టాలు ఇచ్చి లేఅవుట్లు వేసింది. ఈ ప్రాజెక్టులో పార్కులు, రోడ్లు ఓపెన్ ప్లేస్ తదితర ప్రజా అవసరాలకు కేటాయించిన ఎకరంనర భూమి కబ్జాకు గురైంది. సర్వే నంబర్ 17 లోని ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాలు తయారుచేసి చెన్నాదాస్ అనే వ్యక్తి అక్రమాలకు పాల్పడుతున్నట్లు పత్రికల కథనం. ప్రభుత్వం వీటిపై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది.

కుసులవాడ భూములు ఆనందపురం మండలం కుసులవాడలో 1970దశకంలో ల్యాండ్ సీలింగ్ మిగుల భూమి సుమారు 43 ఎకరాలు సర్వే నంబరు 98, 108లో ఎస్‌సి, బిసిలు 43 కుటుంబాలకు కేటాయించింది. పద్మనాభం, కొంత్యాం మధ్య ఉన్న ఈ భూమి విలువ సుమారు 100 కోట్లు ఉంటుంది. వీటిపై అధికార పార్టీ పెద్దల కన్ను పడిరది. పేదలను బెదిరిస్తూ ల్యాండ్ పూలింగ్‌కు పథకం వేశారు. పేదలను లొంగ తీసుకొని ఎకరాలకు 13 లక్షల చొప్పున చెల్లించి భూములు లాక్కోవాలని చూస్తున్నారు.

ఈ అంశాలన్నీ వివిధ పత్రికల్లోనూ, ప్రచారమాంధ్యమాల్లోనూ పుంకాలు పుంకాలుగా వస్తున్నాయి. అయినా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. విశాఖను రాజధానిగా చేస్తామన్న ప్రభుత్వ ప్రకటనలో అక్రమార్కుల భూతంధాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. అధికార అండతో వేల కోట్ల రూపాయలు విలువైన భూములను అన్యాక్రాంత మవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే ఈ భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేయించాలి. అక్రమార్కులను శిక్షించి, ప్రభుత్వ, ప్రజల భూములను కాపాడాలి. లేనిపక్షంలో ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని సిపిఎం పార్టీ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నది.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అమర్నాథ్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారినీ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చివచ్చి అమర్నాథ్ కు ఆలయ కమిటీ వ్యవస్థాపకుడు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు ఆలయ సాంప్రదాయంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార



ప్రతినిధి మల్ల బుల్లిబాబు, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులను ఆకట్టుకున్న యయాతి పద్య నాటకం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గవరపాలెం కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా స్థానిక నల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో సోమవారం ఖమ్మం జిల్లా మధిర సుమిత్ర యూత్ వారిచే ప్రదర్శించబడిన యయాతిపౌరాణిక పద్య నాటకం ప్రేక్షకులను ఎంతో అలరించింది. నాటకంలో ఏయాతి పాత్ర గారి శాంతయ్య దేవయాని షర్మి ష్ట లుగా నటించిన అమృత వర్షిని గుడివాడ లహరి పాత్రో చితంగా నటించి పాత్రలకు న్యాయం చేకూర్చారు. నాటకంలో శు క్రాచార్యునిగా సుబ్బరాజు మంత్రిగా రమణారావుపూరుడుగా సుబ్బరాజు, ప్రధాని పాత్రలు పోషించారు. సాంకేతిక పరంగా నాటకానికి హార్మోనియం రమేష్ మేకప్ పరమేష్ కీబోర్డు సురభి నాగరాజు సెట్టింగ్ రాంబాబు తమ సహకారం అందించి నాటకం రసవత్తరంగా సాగేందుకు సహకరించారు. నాటక కళాకారులను కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రీ సన్యాసినాయుడు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో నాటక ఉత్సవాలు ఆర్గనైజర్లు కే యం నాయుడు, కొణతాల మురళీకృష్ణ, దేవాదుల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గవరపాలెం కనకదుర్గమ్మ ఉత్సవం









**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం సతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా మహోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి అమ్మవారి రథోత్సవజాతర కనివిని ఎరుగని రీతిలో కన్నుల పండుగ జరిగింది.

స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రారంభమైన ఈ ఉత్సవాన్ని వైసిపి నాయకులు దాడి జయవీర్, పట్టణ సీఐ దాడి మోహన్ రావు, ప్రారంభించారు. ఈ ఊరేగింపులో పలు రాష్ట్రాల నుండి వివిధ నేలవేషాలు జానపద కళారూపాలు,కేరళ వాయిద్యాలు , బాదం గిరి భాజా,, గుర్రం డాన్స్, తెలంగాణబోనాలు ,తీన్మార్ , మహిళలకేరళ వాయిద్యాలు, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జైగంటలు, డోల్ బాజాడో ల్ , కేరళ పులులు, అమ్మవార్ల నృత్యాలు, తోపాటు వైసీపీ యువ నాయకులు దాడి జయవీర్ సాకారంతో నవదుర్గలు ఊరేగింపు, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్, బుర్రకథలు, రేలారే రేలా వంటి స్టేజి ప్రోగ్రాములు, మందుగుండు సీతారామయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో బాణాసంచా ప్రదర్శన ప్రజలను అలరించాయి. వీటితోపాటు భారీవిద్యుత్ లైటింగ్, స్టేజ్ ప్రోగ్రాంలతో అనకాపల్లి పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొన్నది, పలు నేలవేషాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ప్రముఖ వర్తకులు మల్ల జగప్పారావు, పాలిమేర శ్రీను ఆలయ కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# 7.50కోట్లతో అనకాపల్లి నూకాంబిక ఆలయం అభివృద్ధి

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అనకాపల్లి ప్రజల ఇలవేల్పు, ఆరాధ్యదైవమైన నూకాలమ్మతల్లిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ అమ్మవారి గర్భాలయం ప్రాకారమండపాన్ని ఏడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే మూడున్నర కోట్ల రూపాయలకు ప్రభుత్వ ఆమోదం లభించిందని, మిగిలిన మొత్తాన్ని కూడా త్వరలోనే కేటాయించి అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. అలాగే సీఎస్ఆర్ నిధుల నుంచి మరి కొంత మొత్తాన్ని తీసుకువచ్చి ఆలయంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ అనకాపల్లి పట్టణంలోని శతకంపట్టులోని కనకదుర్గ అమ్మవారిని, అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న అమ్మవారిని, వేల్పుల వీధిలోని అమ్మవారిని, కోట్ని వీధిలో ఉన్న దుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# (ప్రభుత్వ) రాణా ఆఫీసు స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణం నడిబొడ్డున పోలీసు స్టేషన్ ప్రక్కనే ఉన్న (ప్రభుత్వ)రాణా ఆఫీసు స్థలంను చదునుచేసి అమ్మకానికి పెట్టిన కబ్జాదారుల నుండికాపాడాలని ఆర్డీవో, జీవీఎంసీ కార్యాలయాల వద్దఅఖిలపక్ష పార్టీలు ధర్నానిర్వహించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ నడిబొడ్డున పోలీసు స్టేషన్ ప్రక్కన, తహశీల్దార్ ఆఫీసు ఎదురుగా ఉన్న ప్రభుత్వ రాణా భూమి ప్రభుత్వ రెవిన్యూ జి.వి.ఎం.సి. రికార్డులలో నమోదు కాబడిఉన్న దానిని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి. ఆక్రమణ చేసిన కబ్జాదారులు కోర్టు కేసు ఉండగా నిర్భయంగా నేల చదును చేసి ప్లాట్లుగా విభజించి అమ్మకానికి పెట్టారు. ప్రభుత్వ స్థలాన్ని తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జాచేసిన వారిపై రెవిన్యూ, జి.వి.ఎం.సి. జోనల్ అధికారులు కబ్జాదారునిపై చర్యలు చేపట్టకపోవడం, పనులను నిలుపుదల చేయకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. కబ్జాదారుడు. సదరు స్థలానికి జి.వి.ఎం.సి. వారిచేత పన్ను వేయించుకోవడానికి ప్రయత్నిస్తుండగా అధికార్లు, కూడా సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా రెవిన్యూ అధికార్లు గాని, జి.వి.ఎం.సి. జోనల్ అధికారులు గాని కోర్టులో కబ్జాదారునికి వ్యతిరేకంగా పనులు నిలుపుదల కోసం అభ్యంతరం తెలుపుతూ "అఫిడవిట్" దాఖలు చేయకపోవడం శోచనీయం.అన్నారు.పట్టణ నడిబొడ్డున ఉన్న వందల కోట్ల విలువచేసే ప్రభుత్వం స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలి.తప్పుడు పత్రాలు సృష్టించిన కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలి.



కబ్జాదారులు నేల చదునుకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి తక్షణమే నిలుపుదల చేయించాలి.

కోర్టులో కేసు ఉండగా స్థల కబ్జాదారు పనులు చేస్తున్నందున వారిపై కోర్టు దిక్కరణ కేసునమోదు చేయాలి..

జి.వి.ఎం.సి. వారు ఎట్టి పరిస్థితుల్లోను ఆ కబ్జా స్థలానికి పన్ను వేయరాదు. ప్రభుత్వం వెంటనే రాణా స్థలాన్ని స్వాధీనపర్చుకొని బోర్డులు ఏర్పాటు చేయాలి.

ఆ స్థలాన్ని కొత్తగా జిల్లా ఏర్పాటు అయినందున అందులో కొత్త ప్రభుత్వకార్యాలయాలు నిర్మించాలి. లేకుంటే అఖిలపక్ష పార్టీల తరపున పేదలకు ఇళ్ళ స్థలాలుకు ఆక్రమింపచేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు వైస్ భద్రం, కోన లక్ష్మణ,తా కాశి. వెంకటేశ్వరరావు,కోరుబి ల్లి శంకర్రావు, ముక్కాల చిన్ని, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొణతాల. హరినాథ్ బాబు, , బీఎస్పీ నాయకులు సూది కొండ మాణిక్యాలరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టమూరి. నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఉన్నవారు ఇలా చేయకపోతే బ్రెయిన్ డ్యామేజ్ అవుతుంది




వయసు పెరిగిన వారి ఇది చాలా సాధారణం కాబట్టి, సాధారణ సంకేతాలు, లక్షణాలను గుర్తుంచుకోవడం ముఖ్యం.

**ఎప్పుడు చేయించుకోవాలంటే..** రెగ్యులర్‌గా 3 నెలల వారీగా HbA1c, 6 నెలలకి ఓసారి పూర్తి బాడీ చెకప్స్ అవసరం. డయాబెటీస్‌తో బాధపడుతున్న వృద్ధులు కూడా క్రమం తప్పకుండా భోజనం తీసుకోవాలి. సాధారణంగా వారికి హైపోగ్లైసీమియాని అభివృద్ధి చేస్తారు. అంటే రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోయినప్పుడు అంత ప్రమాదకరం కాదు. వారు మందులు, ఇన్సులిన్ తీసుకుని వారి భోజనం తీసుకోకపోతే ప్రమాదకరం అవుతుంది. దీని వల్ల తల తిరగడం చేతలు, కాళ్ళు చల్లబడటం, స్పృహ కోల్పోవడం వంటివి ఉంటాయి. ఇది పర్మినెంట్, బ్రెయిన్ డ్యామేజ్ కారణమవ్వొచ్చు. కాబట్టి ముందే గుర్తించి పంచదార తింటే తక్షణమే మెరుగవుతుందని కేర్ 4 పేరెంట్స్‌లో కో ఫౌండర్ అండర్ సర్జన్ జెరియాటిక్ కేర్ డాక్టర్ అమన్ ఖేరా చెబుతున్నారు.

**షుగర్ లక్షణాలు..** సాధార లక్షణాలను చూస్తే ఎక్కువగా దాహం, ఎక్కువగా మూత్రం రావడం, బరువు తగ్గడం. వృద్ధులు సాధారణంగా టైప్ 2 డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. దీనిని మెచ్యూరిటీ ఆన్ సెట్ డయాబెటిస్ అని అంటారు. సాధారణంగా ఇది 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు తర్వాత వస్తుంది.

దీని ట్రీట్‌మెంట్‌కు సాధారణంగా ఇన్సులిన్ అవసరం లేదు. కానీ నోటి ద్వారా తీసుకునే మందులతో ట్రీట్‌మెంట్ చేస్తారు. అయినప్పటికీ, ఏదైనా కారణం వల్ల తీవ్రమైన అన్‌కంట్రోల్డ్ సిట్యువేషన్‌లో ఇన్సులిన్ అవసరం.

**సమస్య పెరిగితే వచ్చే సమస్యలు..** డయాబెటీస్ ఉన్నవారిలో చాలా సమస్యలు తీసుకొస్తుందని తెలుసుకోవడం ముఖ్యం. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్స్, పెరిఫెరల్ వాస్కులర్ వ్యాధులు, దీర్ఘకాలికంగా మూత్రపిండ వైఫల్యాలు, అంధత్వం కావొచ్చు. కాబట్టి డయాబెటీస్ ట్రీట్‌మెంట్‌తో పాటు డయాబెటిస్ నియంత్రణను పర్యవేక్షించేందుకు, సమస్యలను గుర్తించేందుకు రెగ్యులర్‌గా చెక్ చేయించుకోవడం ముఖ్యం. మీ వయస్సులో మీరు డయాబెటీస్ ప్రేరిత లక్షణాలు, ఆర్గాన్స్ ఫెయిల్ అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వృద్ధాప్యంతో పెరుగుతున్న ఇన్సులిన్ నిరోధకత, బలహీనమైన ప్యాంక్రియాటిక్ ఐలెట్ పనితీరు మీ జీవితకాలం 74 సంవత్సరాలకు తగ్గుతుంది.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే..** వయసు ఎక్కువగా ఉండి డయాబెటీస్ ఉన్నవారికి ప్రతిసారీ కొంత చక్కెర, స్వీట్లను దగ్గర ఉంచుకోవడం ముఖ్యం. ఎందుకంటే ఇది ప్రాణాలను కాపాడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి మందులతో పాటు, నడక, నియంత్రిత ఆహారం వంటివి క్రమం తప్పకుండా వర్కౌట్ చాలా అవసరం. రోజూ 45 నిమిషాల పాటు నడవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. శిక్షణ పొందిన పోషకాహార నిపుణుల డైట్ సలహాలను కచ్చితంగా పాటించాలి. ఆరోగ్యకరమైన జీవితానికి రక్తంలో చక్కెర స్థాయిలను సరైన నియంత్రణలో ఉంచుకోవడం చాలా అవసమని వృద్ధులు తెలుసుకోవాలి.

# ఇంట్లోనే ఈజీగా ఈ ప్రోటీన్ షేక్స్ చేయండి



ఇప్పుడు చెప్పే ప్రోటీన్ షేక్స్ అన్నీ కూడా ఇంట్లోనే ప్రిపేర్ చేసుకోవచ్చు. వీటిలో వాడే పదార్థాలన్నీ కూడా ఆరోగ్యానికి మేలు చేసేవే. కాబట్టి వీటిని రెగ్యులర్‌గా చేసుకుని తాగొచ్చు. మజిల్ మాస్‌ను పొందేందుకు నేచురల్ అండ్ టేస్టీ ప్రోటీన్ షేక్స్ ఉన్నాయి.

**బెర్రీ స్మూతీ..**

**కావాల్సిన పదార్థాలు..**

1 కప్పు రాస్ప్‌బెర్రీ, 1 కప్పు బ్లూబెర్రీ, 2 టేబుల్ స్పూన్ల పెరుగు, సగం అరటిపండు, పైన పదార్థాలన్నీ ఫ్రిజ్‌లో ఉంచి తీసి చేస్తే షేక్ థిక్‌గా వస్తుంది.

1 టేబుల్ స్పూన్ పీనట్ బటర్, నీరు తగినంత.

**తయారీ విధానం..** పైన చెప్పిన పదార్థాలన్నీ మిక్సీ బ్లెండర్‌లో వేసి థిక్‌గా అయ్యేవరకూ కలపండి. ఈ డ్రింక్‌ని ఓ గ్లాస్‌లో వేయండి. పైనుంచి మీకు ఇష్టమైన బెర్రీస్‌తో గార్నిష్ చేసి సర్వ్ చేయండి.

**కుకీస్ అండ్ క్రీమ్ స్మూతీ..**

**కావాల్సిన పదార్థాలు..** 1 స్కూప్ కుకీస్, క్రీమ్ ప్రోటీన్ పౌడర్. అరకప్పు స్కిమ్డ్ మిల్క్. 2 టేబుల్ స్పూన్ల గ్రీక్ యోగర్ట్. 2 టేబుల్ స్పూన్ల పాశ్చరైజ్డ్ ఎగ్స్‌లోని తెల్లసొన. అరకప్పు ఐస్ క్యూబ్స్. 2 స్కూప్స్ పీనట్ బటర్. విప్డ్ క్రీమ్

**తయారీ విధానం..** కుకీలు, క్రీమ్ ప్రోటీన్ పౌడర్, పాలు, పెరుగు, గుడ్లులోని తెల్ల సొన, పీనట్ బటర్, ఐస్ అన్నీ కూడా బ్లెండర్‌లో వేసి బ్లెండ్ చేయాలి.

ఇలా తయారైన స్మూతీని గ్లాస్‌లో పోసి, పైన కుకీస్, విప్డ్ క్రీమ్‌తో గార్నిష్ చేయాలి.

కుకీలు, క్రీమ్ ప్రోటీన్ పౌడర్, పాలు, పెరుగు, గుడ్లులోని తెల్ల సొన, పీనట్ బటర్, ఐస్ అన్నీ కూడా బ్లెండర్‌లో వేసి బ్లెండ్ చేయాలి.

ఇలా తయారైన స్మూతీని గ్లాస్‌లో పోసి, పైన కుకీస్, విప్డ్ క్రీమ్‌తో గార్నిష్ చేయాలి.

వీటన్నింటిని మీకు ఇష్టమైన విధంగా గార్నిష్ చేసుకోవచ్చు. ఇందులోనూ మీ ఫేవరేట్ బెర్రీస్, డ్రైఫ్రూట్స్ యాడ్ చేసుకుని హ్యాపీగా వీటన్నింటిని ఎంజాయ్ చేయొచ్చు. అయితే అన్ని కూడా మోతాదుకి మించి తీసుకూడదని గుర్తుపెట్టుకోండి.

**చాక్లెట్ పీనట్ బటర్ స్మూతీ..**

**కావాల్సిన పదార్థాలు..**

1 కప్పు కొకో పౌడర్, 1 కప్పు ఖర్జూరాలు, సగం ఫ్రోజెన్ అరటిపండు, 2 టేబుల్ స్పూన్ల చియా సీడ్స్, 2 టేబుల్ స్పూన్ల పెరుగు, 2 స్కూప్స్ పీనట్ బటర్, 1 కప్పు ఐస్.

**తయారీ విధానం..**

అన్ని పదార్థాలను బ్లెండర్‌లో వేసి, థిక్ పేస్ట్ అయ్యే వరకూ బ్లెండ్ చేయండి.. చివరగా స్మూతీని గ్లాస్‌లో వేసి చియా సీడ్స్‌తో సర్వ్ చేయండి.

# ప్రతిరోజూ ఈ సూపర్ ఫుడ్స్ తీసుకుంటే మధుమేహం మీ దరి చేరదంటోన్న నిపుణులు




అధిక రక్త చక్కెరను డయాబెటిస్ అని కూడా అంటారు. అయితే, మధుమేహం లేకపోతే, శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరగడం మధుమేహం ప్రారంభ సంకేతంగా గుర్తించాలి. మధుమేహం సమస్యను జాగ్రత్తగా పరిగణించకుంటే, అది కూడా చాలా ప్రమాదకరమైనదని రుజువు చేస్తుంది. శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి పెరిగితే అనేక సమస్యలు, రోగాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇటువంటి పరిస్థితిలో, మీరు శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడం చాలా ముఖ్యం. సాధారణ వ్యక్తికి, తినకముందు రక్తంలో చక్కెర స్థాయి 100 కంటే తక్కువగా ఉండాలి. అదే సమయంలో తిన్న తర్వాత, రక్తంలో చక్కెర స్థాయి 140 కంటే తక్కువగా ఉండాలి.

ఈ క్రమంలో ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉండే కొన్ని సూపర్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకోబోతున్నాం. ఇందులో ఉండే అధిక పోషక విలువల కారణంగా వీటిని సూపర్ ఫుడ్స్ అంటారు. మనం ఏది తిన్నా మన రక్తంలోని చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది.

దాల్చిన చెక్క- డయాబెటిక్ పేషెంట్లలో బాడీ మాస్ ఇండెక్స్‌ను తగ్గించడానికి దాల్చిన చెక్కను ఉపయోగిస్తారు. దాల్చినచెక్కలో వివిధ పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. మీరు దానిని ఎలాంటి వస్తువులతోనైనా తినవచ్చు. దాల్చినచెక్క శరీరంలోని లిపిడ్ స్థాయిలను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా తగ్గిస్తుంది.

బెండకాయ ఫ్లేవనాయిడ్లకు మంచి మూలం. ఫ్లేవనాయిడ్స్ అనేది యాంటీఆక్సిడెంట్. ఇది హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బెండలో పాలీశాకరైడ్ అనే సమ్మేళనం పుష్కలంగా ఉంటుంది. పాలీశాకరైడ్‌లు శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడం ద్వారా పని చేస్తాయి.

**పెరుగు:** మీరు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించాలనుకుంటే, ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే పులియబెట్టిన ఆహారాలు మీకు చాలా సహాయపడతాయి. పెరుగు మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది. ఇది మీకు చాలా సహాయపడుతుంది.

చిక్కుళ్ళు అన్ని రకాల కాయధాన్యాలు, బీన్స్, చిక్పీస్ మొదలైనవి. వీటన్నింటిలో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కరిగే ఫైబర్ జీర్ణక్రియను మందగించడానికి సహాయపడుతుంది. క్రమంగా, ఈ ప్రక్రియ ఆహారం తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది.


**విత్తనాలు:** గుమ్మడి గింజలు, అవిసె గింజలు, చియా గింజలు మొదలైన విత్తనాలలో వివిధ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి అధిక రక్తంలో చక్కెర రోగులకు సూపర్ ఫుడ్ కంటే తక్కువ కాదు.

**తృణధాన్యాలు:** చిక్కుళ్ళు వలె, కరిగే ఫైబర్ కూడా తృణధాన్యాలలో కనిపిస్తుంది. ఓట్స్, క్వినోవా, హోల్ వీట్ మొదలైన తృణధాన్యాలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. వాటిని ఉడికించడం చాలా సులభం, మీరు వాటిని ప్రతిరోజూ తినవచ్చు.

మొలకులు కూడా పోషకాలకు మంచి మూలాలుగా పరిగణిస్తుంటారు. రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. అంతే కాకుండా రోజూ నట్స్ తీసుకోవడం వల్ల కార్డియోవాస్క్యులర్ డిసీజ్ రిస్క్ కూడా తగ్గుతుంది.

గుడ్లు ఒక ప్రసిద్ధ సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తుంటారు. గుడ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇటువంటి పరిస్థితిలో ఆహారంలో చేర్చడం మంచి ఎంపిక. గుడ్లు ఇన్సులిన్ సెన్సిటివిటీని తగ్గించడంలో, మెరుగుపరచడంలో కూడా చాలా సహాయపడతాయి.

# వయస్సు అయ్యేకొద్దీ మీ ఎముకలు స్ట్రాంగ్ గా ఉండాలంటే ఇవన్నీ తినండి




జాగ్రత్తలు తీసుకోకుంటే శరీరం వృద్ధాప్యం అయ్యే కొద్దీ పాడైపోయే వాటిలో ఎముకలు ఒకటి. కాబట్టి చిన్న వయసులోనే ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఇది గాయం మరియు బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కాల్షియం అనేది ఎముక సాంద్రత మరియు ఎముకల బలాన్ని పెంచడంలో సహాయపడే ఒక ఖనిజం. చిన్నతనం నుండి, మనం ఎముకలను బలోపేతం చేయడానికి పాలు మరియు కాల్షియం సప్లిమెంట్స్ వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకుంటాము.

అయితే శరీరంలో ఎముకలు ఆరోగ్యంగా ఉండేందుకు కాల్షియం మాత్రమే ఉపయోగపడదు. మీ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనేక ఇతర పోషకాలు సమానంగా అవసరం. కలిసి, ఈ ఖనిజాలు మీ ఎముకల సాంద్రతను పెంచుతాయి మరియు మీ వయస్సులో వాటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. కాల్షియంతో పాటు, మీ ఎముకల సాంద్రతను పెంచడానికి అవసరమైన కొన్ని ఇతర ముఖ్యమైన పోషకాలు మరియు వాటి ఆహార వనరులు ఇక్కడ ఉన్నాయి.

విటమిన్ కె గుండె జబ్బులు, మధుమేహం మరియు క్యాన్సర్‌ను నివారించడానికి విటమిన్ కె తీసుకోవడం ఎల్లప్పుడూ శరీరానికి అవసరమని చెప్పారు. ఇవి కాకుండా, మీ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీరు మీ ఆహారంలో విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవాలి. విటమిన్ %ఖ% రక్తం గడ్డకట్టడం మరియు కాల్షియం జీవక్రియలో ముఖ్యమైన పాత్ర పోషించే ప్రోటీన్‌ను సక్రియం చేయడంలో సహాయపడుతుంది. ఇది ఎముకలలో కాల్షియం నిక్షేపణను నియంత్రిస్తుంది. అదనంగా, విటమిన్ %ఖ% మాతృక %+ూూ% అని పిలువబడే మరొక ప్రోటీన్‌ను సక్రియం చేయడం ద్వారా శరీరంలోని మృదు కణజాలాలలో కాల్షియం చేరడాన్ని నిరోధిస్తుంది. మహిళలు రోజుకు సగటున 122 ఎంసిజి విటమిన్ కె తీసుకోవాలి. పురుషులకు ఇది 138 mcg. విటమిన్ K యొక్క కొన్ని సాధారణ ఆహార వనరులు బ్రోకలీ, బచ్చలికూర, క్యాబేజీ మరియు బచ్చలికూర.

విటమిన్ డి ఎముక సాంద్రతను పెంచడానికి మరియు ఆరోగ్యకరమైన ఎముక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి విటమిన్ డి శరీరానికి అవసరం. దీనిని సన్‌షైన్ విటమిన్ అని కూడా అంటారు. సూర్యరశ్మి మన చర్మాన్ని తాకినప్పుడు, అది కణాలలో నిల్వ చేయబడిన కొలెస్ట్రాల్‌ను విచ్ఛిన్నం చేస్తుంది మరియు శరీరంలో కొవ్వులో కరిగే విటమిన్‌లను ఉత్పత్తి చేస్తుంది. విటమిన్ డి కాల్షియంను గ్రహించి రక్తంలో పోషకాలను తగిన స్థాయిలో నిర్వహించడానికి సహాయపడుతుంది. మీ శరీరంలో రక్తంలో కాల్షియం తక్కువగా ఉన్నప్పుడు, మీరు తినే ఆహారం నుండి ఈ పోషకాన్ని గ్రహించడం లేదా మీ ఎముకల నుండి లాగడం ప్రారంభిస్తుంది. విటమిన్ D కోసం సిఫార్సు చేయబడిన రోజువారీ భత్యం యువకులకు 600 IU. 70 ఏళ్ళు పైబడిన పెద్దలు రోజుకు 800 IU తీసుకోవాలి. మీరు ఓక్రా, బచ్చలికూర, సోయాబీన్స్, సార్డినెస్ మరియు సాల్మన్ నుండి కూడా విటమిన్ డి పొందవచ్చు.

ప్రొటీన్ కణాల పెరుగుదలకు మరియు కణాల పునరుత్పత్తికి ప్రోటీన్ అవసరమని చాలా మందికి తెలుసు. ప్రోటీన్ యొక్క మరొక ముఖ్యమైన విధి పెరుగుదల సమయంలో ఎముక ద్రవ్యరాశి సాంద్రతను నిర్వహించడం మరియు వృద్ధాప్యంలో ఎముక మరియు కండర ద్రవ్యరాశిని సంరక్షించడం. అధిక-ప్రోటీన్ ఆహారం ఎముక ఖనిజ సాంద్రతను పెంచుతుందని మరియు ఎముక క్షీణత రేటును నెమ్మదిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఎముక పరిమాణంలో 50 శాతం మాస్ ప్రోటీన్‌లో మూడింట ఒకవంతు. తగినంత ప్రోటీన్ తినడం వల్ల ఎముకలు పగుళ్ల మరియు అరిగిపోయే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఒక వ్యక్తికి వారి శరీర బరువు ఆధారంగా రోజుకు 0.8 గ్రాముల ప్రోటీన్ అవసరం. కాయధాన్యాలు, బీన్స్, మాంసం, పౌల్ట్రీ మరియు పాల ఉత్పత్తులు ప్రోటీన్-రిచ్ ఫుడ్స్.

మెగ్నీషియం మెగ్నీషియం మీ శరీరంలో 300 కంటే ఎక్కువ ప్రతిచర్యలను సక్రియం చేయడంలో సహాయపడే ఒక పోషకం. అదనంగా, ఈ ఖనిజంలో 60 శాతం ఎముక కణజాలంలో కనుగొనబడింది, ఇది ఎముక ఆరోగ్యానికి అవసరం. తక్కువ మొత్తంలో మెగ్నీషియం తీసుకునే వారి కంటే ఎక్కువ మొత్తంలో మెగ్నీషియం తీసుకునే వ్యక్తులు మంచి ఎముక ద్రవ్యరాశిని కలిగి ఉంటారని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. మెగ్నీషియం ఆరోగ్యకరమైన ఎముకలకు ముఖ్యమైనది. అలాగే, బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడం చాలా అవసరం. 310-320 mg మెగ్నీషియం 19-30 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి సిఫార్సు చేయబడిన రోజువారీ తీసుకోవడం. 31 ఏళ్లు పైబడిన వారికి ఇది 400-420 మి.గ్రా. గింజలు, చిక్కుళ్ళు, గింజలు మరియు తృణధాన్యాలు వంటి ఆహారాలను తినడం ద్వారా ఆహారంలో మెగ్నీషియం తీసుకోవడం పెరుగుతుంది.

విటమిన్ సి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్ సి కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని సమీక్ష అధ్యయనం సూచిస్తుంది. ఎముకల పెరుగుదల మరియు పునర్నిర్మాణం మరియు బోలు ఎముకల వ్యాధి నివారణకు విటమిన్ సి ప్రయోజనకరంగా ఉన్నట్లు కనుగొనబడింది. విటమిన్ సి ఎముక మాతృకలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తుంది. అంతేకాకుండా, విటమిన్ సి కూడా శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఒక వ్యక్తికి అవసరమైన విటమిన్ సి యొక్క సాధారణ మొత్తం రోజుకు 500 mg మరియు 1000 mg మధ్య ఉంటుంది. నారింజ, టమోటాలు మరియు ఇతర సిట్రస్ పండ్లను తినడం ద్వారా, శరీరానికి తగినంత విటమిన్ సి లభిస్తుంది.

# జుట్టు రాలడం.. చుండ్రుతో ఇబ్బంది పడుతున్నారా.. ఈ సమస్యలకు చెక్ పెట్టాలంటే ఇలా చేయండి



జుట్టు రాలడం లేదా అలోపేసియా అనేది జుట్టు రాలడానికి మరో రూపం. ఇది శరీరంలో ఎక్కడైనా జరగవచ్చు, కానీ చాలా సాధారణ రకం తలపై సంభవిస్తుంది. ఈ పరిస్థితి మగ, ఆడ ఇద్దరిలో వస్తుంది. జుట్టు రాలడానికి కారణం ఏంటి..? దీనిపై చాలా గందరగోళం నెలకొని ఉంది. కానీ వాటిలో చాలా వరకు అపోహలు ఉన్నాయి. వాటిని కాసేపు పక్కన పెడితే.. ముఖ్యంగా పేలవమైన జీవనశైలి, దారుణమైన ఆహార నిర్లక్ష్యం కారణంగా ఇలా జరుగుతుందని చెప్పవచ్చు. ఈ రెండు కారణాల వల్ల ఈ రోజుల్లో ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. చిన్నవయసులోనే జుట్టు రాలిపోతోంది. చాలామంది ఈ సమస్యను ఎదుర్కోవటానికి రసాయన ఉత్పత్తులను ఉపయోగించడం కూడా ఓ కారణంగా వైద్య నిపుణులు చెబుతున్నారు. కానీ తరువాత వారు వాటి దుష్ప్రభావాలను కూడా చూడవలసి ఉంటుంది. మీరు కూడా ఇలాంటి సమస్యతో బాధపడుతున్నట్లయితే.. ఈ రోజు మీ కోసం జ్యూస్‌కి సంబంధించిన ప్రత్యేక పరిష్కారాన్ని తీసుకువచ్చాం. మీరు మీ ఫుడ్ మెనూలో ఈ 4 రకాల రసాలను చేర్చుకోండి.

**చుండ్రు, దురద స్కాల్ప్‌తో..** చుండ్రు, తలలో దురద మిమ్మల్ని బాధపెడుతున్నాయా..? మీరు కలబంద జ్యూస్ త్రాగవచ్చు. అసలైన, అనేక రకాల విటమిన్లు కలబందలో ఉంటాయి. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేయడానికి పని చేస్తాయి. అలాగే చుండ్రు, దురదను తొలగిస్తుంది. జుట్టుకు మెరుపు రావాలంటే కలబందను గ్రైండ్ చేసి నేరుగా జుట్టుకు పట్టించాలి.

**జుట్టు దట్టంగా, బలంగా మారుతుంది:** క్యారెట్ జ్యూస్ (జుట్టు సంరక్షణ కోసం జ్యూస్) రక్తాన్ని పెంచేదిగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఇ, ఎ జుట్టు పెరుగుదలకు చాలా మేలు చేస్తాయి. మీకు దట్టమైన, బలమైన జుట్టు కావాలంటే.. రోజూ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్ తాగడం అలవాటు చేసుకోండి. మీ జుట్టు బలంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదు.

**రక్త ప్రసరణ మెరుగవుతుంది :** దోసకాయ తీసుకోవడం కడుపుకు చాలా మంచిదని తెలుసుకోండి. కానీ ఇది పొట్టకే కాదు.. తల వెంట్రుకలకు కూడా ఎంతో మేలు చేస్తుంది. రోజూ ఒక గ్లాసు దోసకాయ రసం తాగడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఒక గ్లాసు దోసకాయ రసం పెరిగిన శరీర బరువును తగ్గించడానికి, గుండెను బలోపేతం చేయడానికి కూడా పనిచేస్తుంది.

**జుట్టు రాలే సమస్య తగ్గుతుంది :** కివి ఒక కాలానుగుణ పండు. దీని రుచి కొద్దిగా పుల్లగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. మీరు ప్రతిరోజూ ఒక గ్లాసు కివీ జ్యూస్ తాగితే.. జుట్టు రాలడం సమస్య చాలా వరకు తగ్గుతుంది. ఈ పండు గుజ్జును తీసి తలకు పట్టించడం వల్ల జుట్టు మెరుపు కూడా పెరుగుతుంది.

# అవిసె గింజల్ని వీరు అస్సలు తినొద్దు



ఆయుర్వేదంలో అవిసెల గురించి మాట్లాడేప్పుడు.. ఈ గింజలు శరీరంలో వాతాన్ని సమతుల్యం చేస్తాయని చెబుతారు. వాటిని బాల్య అంటే ఇమ్యూనిటీ, మేధ్య అంటే మెదడు బూస్టర్‌గా పిలుస్తారు. కాబట్టి.. వీటిని తీసుకోవడం చాలా మంచిది. ఈ విత్తనాలలో ఒమేగా 3, ఒమేగా 6లు పుష్కలంగా ఉంటాయి. ADHD, హైడర్ టెన్షన్, అల్జీమర్స్ వంటి వ్యాధులు వీటిని తినడం వల్ల దూరమవుతాయి.

వీటిని తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇవి వేడిని కలిగిస్తాయి. శరీరంలోని పిత్త, కఫా మూలకాలలో అసమతుల్యతను కలిగిస్తాయి. అందువల్ల, పొడి, అకాల ముడతలు, పుండ్లు పడడం వంటి చర్మ సమస్యలు రాకుండా ఉండేందుకు మందులా వీటిని మితంగా తీసుకోవాలి.

పోషకాహార లోపం, ఎముకలు, కీళ్ళ నొప్పులు, బలహీనత, పీరియడ్స్ టైమ్‌లో తక్కువ బ్లీడింగ్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ ఫ్లాక్స్ సీడ్స్‌ని తమ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఇలాంటి సమస్యలన్నీ కూడా దూరమవుతాయి. అలాగే, మీరు డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎదుర్కొన్నా ఈ విత్తనాలు మీకు హెల్ప్ చేస్తాయి. అదే కాకుండా.. తక్కువ బరువుతో బాధపడేవారు వీటిని తినడం వల్ల సరైన బరువుకి వస్తారు.

వీటిని ఎక్కువ తినడం వల్ల హార్మోన్ల సమస్యలు వస్తాయని ముందుగానే చెప్పుకున్నాం. కాబట్టి మీరు పీరియడ్స్ టైమ్‌లో ఉన్నా, బాడీలో అధికంగా వేడితో ఉన్నా, ప్రెగ్నెంట్ కావాలనుకుంటున్నా, శృంగార సమస్యలు ఉన్నా.. ఈ గింజలను తీసుకోకపోవడమే మంచిది.

**ఎలా తినాలంటే..** వీటిని లడ్డూల్లా చేసుకుని తినొచ్చు. పొడిలా చేసి ఇడ్లీ, అన్నం, దోశ వంటి వాటితో కాంబినేషన్‌లా తినొచ్చు. కూరల్లో ఆ పొడిని కూడా వాడుకోవచ్చు. అయితే, వీటిని చేసేందుకు ఇంటర్నెట్‌లో బోలెడ్ వీడియోస్ కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే ముందుగా చెప్పుకున్నట్లు వీటి క్వాంటిటీ విషయంలో జాగ్రత్త అవసరమని చెబుతున్నారు.

## ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో 99వ రోజుకు చేరుకున్న గడప గడపకు మన ప్రభుత్వం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రతీ గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చెరవేసిన ప్రజలందరి ప్రభుత్వం మన సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పెదబొండపల్లి సచివాలయం పరిధిలో ఈరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలియచేస్తూ ప్రజల వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు ఎమ్మెల్యే అలజంగి జోగారావుతీసుకున్నారు.

**పార్వతీపురం రూరల్:** పెదబొండపల్లి సచివాలయం పరిధిలో గల దిబ్బగుడివలస మరియు గదబవలస గ్రామాలలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో ఈ రోజున ఉదయం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంను అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, వాలంటీర్లతో పాటు కలిసి చేపట్టడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ సవరాపు తవుడమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఎగిరెడ్డి లక్ష్మి, గ్రామ వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు అందరూ ఎమ్మెల్యే కి సాదర స్వాగతం పలికి గ్రామంలో గల పెద్ద వీది వద్ద నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ప్రారంభించడం జరిగినది.ఎమ్మెల్యే పెద్ద వీధిలో గడపగడపకు వెల్లి కుటుంబంలో గల ప్రతీ ఒక్క సభ్యులను ఆప్యాయంగా పలకరించి మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు పొందిన ప్రయోజనాన్ని తెలియ చేయడంతో పాటు వారు పొందుతున్న పథకాల వివరాలతో గా, సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి స్వయానా సంతకం చేసిన కరపత్రాన్ని, ప్రభుత్వం 3ఏళ్ల పాలనా కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరాలతో కూడిన బుక్ లెట్ను స్వయానా ఎమ్మెల్యే ఆయన చేతులు మీదుగా వారికి అందచేస్తూ, వారికి అర్హత ఉండి ఇంకేమైనా సంక్షేమ పథకాలు అందటం లేకపోయినా, వారికి గల ఇబ్బందులను సహితం అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కొరకు అధికారులకు ఆదేశించడం జరుగుతుంది.మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మీరంతా మనస్ఫూర్తిగా దీవించాలి అని ఎమ్మెల్యే ప్రతీ గడపలో ప్రజలను కోరగా వారి వద్ద నుంచి పెద్ద యెత్తున మద్దతు లభించడమే కాకుండా గడప గడపనా ఆడపడుచులు ఎమ్మెల్యే కి విజయ తిలకం దిద్ది, హారతి పట్టి మరీ ఆశీర్వదించడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ చైర్మన్లు సిద్ధ జగన్నాధ రావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, మండల అధికారులు, గ్రామాల సర్పంచ్లు జక్కు ప్రవీణ్, జీ సతీష్, పి సూరిబాబు, శ్రీరాములు నాయుడు, ఎంపీటీసీ సభ్యులు బంకూరు రవి కుమార్, పిఎసియేస్ చైర్మన్ జీ దామోదర్, ఏఎంసి డైరెక్టర్ అల్లం ప్రమీలారాణి, వైసీపీ సీనియర్ నాయకులు సవరాపు రాజారావు, అల్లం వెంకట్రావు, వై శ్రీరాము, వంగపండు కృష్ణమూర్తి, జే చిన్నం నాయుడు, బి సింహాచలం, స్కూల్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరావు, స్టేట్ డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, మజ్జి శేఖర్, వెంపలి గురు రాజు, మువ్వల సత్యం నాయుడు, యేగిరెడ్డి రమణమూర్తి, మద్రాపు వాసుదేవరావు, తీళ్ళ సివున్నాయుడు, ఏ రామకృష్ణ, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పైడితల్లి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు



**విజయనగరం:** పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం, విజయనగరం ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. పట్టణంలో పలు అభివృద్ధి, సుందరీకరణ పనులను ఆయన ప్రారంభించారు. సుమారు రూ.18లక్షల వ్యయంతో చేసిన గంటస్థంభం సుందరీకరణను, ఐలాండ్ను, వాటర్ ఫౌంటెన్ను ప్రారంభించారు. మయూరి జంక్షన్ నుంచి వైఎస్ఆర్ జంక్షన్ వరకు, రూ.2.50 కోట్లతో అభివృద్ధి చేసిన రైల్వేస్టేషన్ రోడ్డును, సెంటర్ లైటింగ్, వాటర్ ఫౌంటెన్లను ప్రారంభించారు. అనంతరం విజయనగరం ఉత్సవాల ప్రోమోను మంత్రి లాంఛనంగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ, విజయనగరం పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగానే గంటస్థంభం, రైల్వేస్టేషన్ రోడ్లను ఆధునీకరించడం జరిగిందన్నారు. చారిత్రక పట్టణమైన విజయనగరానికి, గంటస్థంభం తలమానికమని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రధాన రహదారులకు మాత్రమే పరిమితం కాదని, వీధులను కూడా అభివృద్ధి చేస్తామని, విజయనగరానికి ఒక వైభవాన్ని తేవడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. విజయనగరం ఉత్సవాలను, పైడిమాంబ సిరిమానోత్సవాన్ని సంప్రదాయ బద్ధంగా, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. గత రెండేళ్లు కోవిడ్ కారణంగా, సామాన్య భక్తులు సిరిమానోత్సవానికి దూరమయ్యారని, ఈ సారి అందరినీ అనుమతించనున్నట్లు తెలిపారు. అమ్మవారి జాతరకు చుట్టుప్రక్కల జిల్లాలనుంచే కాకుండా, ఇతర రాష్ట్రాలనుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి చెప్పారు.

**ఉత్సవాల ప్రోమోను విడుదల చేసిన మంత్రి**

జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ రూపొందించిన, విజయనగరం ఉత్సవాల ప్రోమో (కర్టెన్ రైజర్)ను, బుధవారం సాయంత్రం మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. స్థానిక మయూరి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన స్క్రీన్పై ఈ ప్రోమోను మంత్రితో పాటు అతిధులంతా తిలకించారు.

ఈ కార్యక్రమాల్లో డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కలెక్టర్ ఎ.సూర్యకుమారి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీ మేయర్లు ఇసరపు రేవతీదేవి, కోలగట్ల శ్రావణి, మున్సిపల్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, ఇఇ శ్రీనివాసరావు, జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి రూ. 12 కోట్లు కొల్లగొట్టిన ఘరానా దొంగ అరెస్ట్



మహారాష్ట్రలోని థానే ప్రాంతంలోని ఐసీఐసీఐ బ్యాంక్ లో రూ. 12 కోట్లు కొల్లగొట్టిన ముఠాలోని కీలక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. జులై 12న ఈ దొంగతనం జరిగింది. 43 ఏళ్ల అల్తాఫ్ షేక్ ను అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఆయన వద్ద నుంచి రూ. 9 కోట్లను రికవరీ చేసినట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో అల్తాఫ్ సోదరి నీలోఫర్ కూడా ఉంది.

అల్తాఫ్ ఐసీఐసీఐ బ్యాంక్ లో కస్టోడియన్ గా పని చేస్తున్నాడు. బ్యాంక్ లాకర్ కీస్ కు ఆయన కేర్ టేకర్ గా ఉన్నాడు. ఈ దోపిడీకి సంబంధించి ఏడాది కాలంగా ఆయన ప్లానింగ్ చేశాడు. ఏసీ డక్ట్ ను కొంచెం వెడల్పు చేశాడు. అందులో డబ్బు పడేస్తే నేరుగా పక్కనున్న చెత్తకుప్ప వద్ద పడేలా ఏర్పాటు చేశారు. దొంగతనం సమయంలో సీసీటీవీని ధ్వంసం చేశాడు. అలారం సిస్టమ్ ను డీయాక్టివేట్ చేశాడు. అనంతరం బ్యాంక్ వాల్ట్ ను ఓపెన్ చేసి... డబ్బును ఏసీ డక్ట్ ద్వారా బయటకు పంపించాడు. ఆ తర్వాత డబ్బు మిస్ అయినట్టు బ్యాంక్ అధికారులు గుర్తించిన తర్వాత ఈ దోపిడీ వెలుగులోకి వచ్చింది.

ఈ విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే షేక్ పరారయ్యాడు. ఆ తర్వాత ఎవరూ తనను గుర్తించకుండా బురఖా? వేసుకుని తిరగడం ప్రారంభించాడు. ఇదే సమయంలో షేక్ కదలికలు పూర్తిగా తెలిసిన ఆయన సోదరి నీలోఫర్ కొంత డబ్బును తన ఇంటికి తరలించింది. ఈ కేసులో ఆమెను కూడా దోషిగా నిర్ధారించిన పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దోపిడీ కేసులో మరో ముగ్గురు అబ్రార్ ఖురేషీ (33), అహ్మద్ ఖాన్ (33), అనుజ్ గిరి (30)లను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## కేరళలో విషాదం.. రోడ్డు ప్రమాదంలో 9 మంది మృతి



విహారయాత్రలో విషాదం నెలకొంది. విహారయాత్రకు వెళ్లిన విద్యార్థుల టూరిస్ట్ బస్సు.. కేరళ ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ప్రమాదంలో 9 మంది మృతిచెందారు. ఈ కేరళలోని పాలక్కాడ్ జిల్లా వడక్కంచేరి వద్ద బుధవారం అర్ధరాత్రి తర్వాత ఘోరం జరిగింది. టూరిస్ట్ బస్సులో ఉన్న ఆరుగురు విద్యార్థులతోపాటు ఆర్టీసీ బస్సులోని ముగ్గురు ప్రయాణికులు మరణించినట్లు తెలుస్తుంది.

ఈ ప్రమాదంలో మొత్తం 36 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగంతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు, కారును ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. టూరిస్ట్ బస్సు కెఎస్ఆర్టిసి బస్సు వెనుక భాగాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని కేరళ మంత్రి తెలిపారు.

కేఎస్ఆర్టీసీ బస్సు కేరళలోని కొట్టారక్కర నుంచి తమిళనాడులోని కోయంబత్తూరుకు వెళ్తోంది, అందులో 81 మంది ప్రయాణికులు ఉన్నారని, వీరిలో ముగ్గురు ప్రమాదంలో మరణించారని ఆయన పేర్కొన్నారు. ఎర్నాకులంలోని బసేలియోస్ విద్యానికేతన్ సీనియర్ సెకండరీ స్కూల్కు చెందిన 42 మంది విద్యార్థులు, ఐదుగురు టీచర్లు విహారయాత్రకు టూరిస్ట్ బస్సులో వెళ్లారు.

ఈ ప్రమాదంలో గాయపడిన వారు పాలక్కాడ్లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆ రాష్ట్ర మంత్రి ఎం బి రాజేష్ పరామర్శించారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఈ ప్రమాదంపై విచారణకు ఆదేశించామని రెవెన్యూ మంత్రి కె. రాజన్ చెప్పారు.

## దగ్గు మందు తాగి గాంబియాలో 66 మంది చిన్నారుల మృతి



ఘోరం చోటు చేసుకుంది. దగ్గు ఉపశమనానికి వాడిన సిరప్ 66 మంది చిన్నారుల ప్రాణాలను బలిగొంది. గాంబియా అనే ఆఫ్రికన్ దేశంలో ఇది చోటు చేసుకుంది. ఈ దగ్గు ఉపశమన ద్రావకాన్ని (సిరప్) భారత్ లోని హర్యానా రాష్ట్రం సోనేపట్ కు చెందిన మెయిడన్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ తయారు చేసినట్టు తేలింది.

దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ గత నెలలో భారత ఔషధ నియంత్రణ మండలి (డీసీజీఐ)ని అప్రమత్తం చేసింది. దీంతో హర్యానా కంపెనీ తయారు చేసిన నాలుగు కాఫ్ సిరప్లపై దర్యాప్తు చేస్తున్నట్టు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వర్గాలు తాజాగా వెల్లడించాయి. డీసీజీఐ వెంటనే ఈ విషయాన్ని హర్యానా రాష్ట్ర ఔషధ మండలి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పాయి. మెయిడన్ ఫార్మాస్యూటికల్ ఈ కాఫ్ సిరప్ లను కేవలం గాంబియాకు మాత్రమే ఎగుమతి చేసినట్టు ప్రాథమిక సమాచారం ఆధారంగా తెలుస్తోంది.

ఈ దగ్గు మందులు ఇతర దేశాలకు కూడా సరఫరా అయి ఉండొచ్చన్న ఆందోళనను ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యక్తం చేసింది. నాలుగు దగ్గు మందుల వల్ల తీవ్రమైన కిడ్నీ సమస్యలు ఏర్పడినట్టు, ఇదే 66 మంది చిన్నారుల ప్రాణాలు పోవడానికి కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనోమ్ పేర్కొన్నారు. మెయిడన్ ఫార్మాస్యూటికల్ తయారు చేసిన ప్రొమెథజైన్ ఓరల్ సొల్యూషన్, కొఫెక్స్ మాలిన్ బేబీ కాఫ్ సిరప్, మేకాఫ్ బేబీ కాఫ్ సిరప్, మాగ్రిప్ ఎన్ కోల్డ్ సిరప్ ఈ ప్రమాదానికి కారణమైనట్టు తెలుస్తోంది.

"ఈ దగ్గు మందుల్లో ఆమోదనీయం కాని స్థాయిలో డైథైలీన్ గ్లైకాల్, ఇథిలీన్ గ్లైకాల్ ఉన్నాయి. వీటితో ప్రాణానికి ఎంతో ప్రమాదకరం. వీటివల్ల కడుపులో నొప్పి, వాంతులు, విరేచనాలు, మూత్ర విసర్జన చేయలేకపోవడం, తలనొప్పి, తీవ్రమైన కిడ్నీ గాయాలతో మరణం సంభవించొచ్చు"అని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది.

## మళ్లీ కవ్వించిన కిమ్.. రెండు వారాల్లో ఆరు క్షిపణుల ప్రయోగం




అమెరికా, జపాన్లను కవ్వించడంలో ముందుండే ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్ మరోమారు ఉద్రిక్తతలు పెంచే ప్రయత్నం చేశారు. ఆంక్షలను బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా క్షిపణులను పరీక్షిస్తున్న ఉత్తర కొరియా ఈ ఉదయం మరో రెండు స్వల్ప శ్రేణి క్షిపణులను పరీక్షించింది. గత రెండు వారాల్లో ఇది ఆరో పరీక్ష కావడం గమనార్హం. నార్త్ కొరియా క్షిపణులను పరీక్షించిన వెంటనే దక్షిణ కొరియా అప్రమత్తమైంది. ఆ దేశ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించింది.

కవ్వింపు చర్యలకు బలమైన ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించింది. కాగా, జపాన్ మీదుగా ఉత్తర కొరియా క్షిపణిని పరీక్షించింది. ఉత్తర కొరియా వరుస క్షిపణి పరీక్షలపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. ఉత్తర కొరియా చర్యలకు రష్యా, చైనా నుంచి లభిస్తున్న రక్షణ సహకారమే కారణమని అమెరికా ఈ సమావేశంలో ఆరోపించింది.

మరోవైపు, తమ దేశం మీదుగా క్షిపణిని పరీక్షించడాన్ని తీవ్రంగా పరిగణించిన జపాన్, దక్షిణ కొరియాలు నిన్న యుద్ధ విన్యాసాలు నిర్వహించాయి. వీటిని అమెరికా సమర్థించింది. తమ నౌకాదళ ఆయుధాలను కొరియా ద్వీపకల్పానికి తరలించింది. ఈ సందర్భంగా దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్స్ స్పందిస్తూ.. ఉత్తర కొరియా నుంచి వచ్చే ఎలాంటి ముప్పునైనా నిర్ణయాత్మక శక్తితో ఎదుర్కొంటామని స్పష్టం చేసింది.

## అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తుండగా విషాదం.. నదిలో కొట్టుకుపోయి 8 మంది మృతి



విజయ దశమి రోజున పశ్చిమ బెంగాల్లోని జల్పాయ్గురిలో పెను విషాదం చోటుచేసుకుంది. అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తూ 8 మంది జలసమాధి అయ్యారు. నవరాత్రుల అనంతరం దుర్గాదేవిని నిన్న స్థానిక మాల్ నదిలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నదీ ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో నిమజ్జనానికి వచ్చిన వారిలో చాలామంది కొట్టుకుపోయారు. వీరిలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మందిని పోలీసులు రక్షించారు. గల్లంతైన వారి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నిన్న రాత్రి 8.30 గంటల సమయంలో ఈ ఘటన జరగడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది.

నిమజ్జనం సందర్భంగా వందలాదిమంది ప్రజలు నది ఒడ్డుకు చేరుకున్నారు. నది మధ్యలో నిమజ్జనం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా వరద పోటెత్తిందని జిల్లా కలెక్టర్ మౌమిత గొడర బసు తెలిపారు. సిక్కిం వంటి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఒక్కసారిగా ఫ్లాష్ ఫ్లడ్స్ సంభవించినట్టు తెలిపారు. కాగా, అందరూ చూస్తుంగానే నదిలో యువకులు కొట్టుకుపోతున్నా ఎవరూ ఏమీ చేయలేకపోయారు. యువకులు నదిలో కొట్టుకు పోతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# కొమరాడ మండల కేంద్రంలో గ్రామ సభ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కేంద్రంలో సచివాలయం వద్ద గురువారం గ్రామసభ సర్పంచ్ సిరికి గంగమ్మ అధ్యక్షతన సీపీఎం పార్టీ తరపున కొల్లి సాంబమూర్తి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు అక్కెన ఉపేంద్ర వైఎస్సార్ నాయకులు మరడాన సింహాసనం నాయుడు సిరికి సింహాచలం నాయుడు టిడిపి జిల్లా నాయకులు మాజీ వైస్ చైర్ మేను గులి పల్లి సుదర్శన్రావుజనసేన పార్టీ ఎస్ రమేష్ ఈ గ్రామ సభలో పాల్గొనడం జరిగింది ఈ గ్రామసభలో మండల కేంద్రంలోగల కొమరాడ గ్రామానికి సంబంధించిన మౌలిక వసతుల గురించి సీపీఎం పార్టీ నాయకులు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ ముఖ్యంగా కొమరాడ మండల కేంద్రంలో రహదారి పూర్తిగా పాడయ్యే పరిస్థితి ఉందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి మన మండల కేంద్రంలోగల రోడ్డు పరిస్థితిని చూసి నవ్వుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయని అలాగే కాల్వలు కూడా కట్టినప్పటికీ నీరు మెయిన్ రోడ్డులో నిల్వ ఉండిపోవడం వల్ల చెరువుల మాదిరిగా కనిపించే పరిస్థితిల్లో చేపలు వదులుకోవడానికి పట్టుకొడానికి వీలుగా ఉండే పరిస్థితి ఉందని అలాగే నీరు నిల్వ ఉండటంతో మలేరియా డెంగ్యూ విష జ్వరాలు వచ్చే పరిస్థితి ఉందని కావున వెంటనే కొమరాడ మండల కేంద్రంలోగల రోడ్డును వేయాలని అలాగే కొత్త బీసీ కొలనీల్లో పదిహేను సంవత్సరాలుగా రోడ్డుగాని కాలువా గాని లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారనికావున ఆ బీసీ కొలనీలో కూడా కాల్వను సి సి రోడ్డు నిర్మించాలని అలాగే ఎవరైనా చనిపోతే శ్మశానానికి తీసుకెళ్లడానికి వెళ్లే రహదారి కూడా పూర్తిగా పాడైపోయింది కావున అరోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని మౌలిక వసతులు కల్పించాలని అలాగే గ్రామంలో పాడైపోయిన కరెంటు స్తంభాలు మార్చాలని పాత బీసీ కొలనీలో సి సి రోడ్డులు కాల్వలు నిర్మించాలని సూచించడం జరిగిందఅలాగే ఏనుగులు వల్ల నష్టపోయిన రైతులకు మూడు సంవత్సరాలైనా నష్టపరిహారం ఇచ్చే పరిస్థితి లేదని కావున నష్టపరిహారం ఇవ్వాలని అలాగే ఈ గ్రామసభకు కొన్ని శాఖల వారు కూడా రావడం లేదని వచ్చే గ్రామ సభకు అన్ని శాఖల వారు కూడా రప్పించాలని అలాగే పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి చెయ్యాలని వచ్చే గ్రామ సభకు వార్డు మెంబర్లు కూడా భాగస్వామి చెయ్యాలని ఆ దిశగా గ్రామాభివృద్ధికి అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామసభకు తెలియజేయడం జరిగింది ఏది ఏమైనా ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే వచ్చే గ్రామసభను బహిష్కరిస్తామని ఈసందర్భంగా తెలియజేస్తున్నాము

# ఆమె



అంశం: ఆమె

శీర్షిక : విధాత మలచిన విశిష్టమైన బహుమతి

నిశీధి తలుపులు తెరచిన నైరాశ్యమా....

మది తలపుల ,వన్నెల జిలుగుల వుత్తేజమా....

బాధ్యతల భువన భాండ పులకింతల ప్రాకృతికమా....

విరితేనెల్లురు సుమధుర ,సుమనోహర ,కావ్యప్రబంధమా..

కన్నుల బాసల వ్నసుల ఒరవడి తెలిపే విశిష్ట యంత్రాంగమా.....

వర్ణించనలవికాని వయ్యారాల విన్యాసమా.....

జలపాతధారల ఆహ్లాదమా.....

జాగృతినింపే అఖండ ఆహార్యమా....

విస్తృతమైన చిద్విలాసపు సోయగమా......

కుసుమాలకన్నా సుతిమెత్తని సౌశీల్యమా.......

సంద్రపు అలల కన్న ఎగసిపడు ఉద్వేగమా......

భానుడిని తలపించె వెలుగుల విస్మయమా......

మంజీరనాదాల మేజువాణీల మేర్నుపర్వతమామె.......

నెత్తుటికుపంలో మరుగుత్తు,దేహంపై కత్తుల యుద్ధం చేస్తున్నా, మృత్యుంజయురాలై నవశకాన్ని అందించునామె.....

నగీషిలు చెక్కిన శిల్పానికి జీవం ఉట్టిపడే సౌందర్యరాశియామె......

ఏరీతిగా మలచినా ఆ రీత్యా అమరిపోయిన విరాజితమా.....

అనురాగంలో,అన్వేషణలో, ఆరాటంలో,అంతర్నిహితంలో మనుగడసాగించు మహాసాగరమా....

చతురతలో, చారు హాసంలో సద్భావనలో విథాత మలచిన అరుదైన అద్భుతం ఆమె కద్దు.....

ఆమె అంతరంగాల భావుకతకు అద్దం పట్టే అఖండ ఖనియేనేమ్మె.....

కవులు కలములో జాలువారే కవనాలకు ప్రాణంపోసే జవరాలేమ్మె.....

విధాత తలపులో మెదిలి

సృష్టికి మ్నులమైన ఆమెను భువికి అందించి అపుర్నుపమైన అంగాంగ వర్ణనాతీతమై..... పార్వతీ,లక్ష్మి,సరస్వతుల శక్తుల మరోర్నుపమైనట్టి బహుమతామెనేమ్మె....

ఆమెలో ఇమిడియున్న విలక్షణమైన మాతృత్వపు మధురిమను చెరచి, నుసిమేయక జగతికి అత్యన్నత జీవనాధారమైన ఆడపిల్లలు కరవవుతున్న తరుణంలో వంశాంకురం కుంటుపడుత్న మానవజాతి మసిబారి బీడువారిపోవు ధరణి....అందుచే అద్వితీయమైన

ఆమెను కాపాడుకుందాం...

అమ్మను రక్షిద్దాం......

ఆడపిల్లను అక్కున చేర్చి గౌరవిద్దాం ,బతకనిద్దాం.....!!

## భూ హక్కు పత్రాల పంపిణీకి జాబితా సిద్ధం చేయండి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల పంపిణీకి జాబితాను సిద్ధం చేయాలని భూపరిపాలన ప్రధాన కమీషనర్ ( సి సి ఎల్ ఏ) జి.సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రీసర్వే పురోగతి , జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల మంజూరుకు చర్యలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన సమగ్ర సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో భూహక్కుదారులకు జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 15 నాటికి కలెక్టర్లు భూహక్కు- భూరక్ష పత్రాలు మంజూరు చేసే పట్టాదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన వివరాలను తొలుత ప్రచురించాలని, ప్రచురించిన జాబితాను కలెక్టర్లు పరిశీలించి, ఖచ్చితమైన తుది జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. ఈ నెల 22 తేదీలోగా పూర్తికావాలని అన్నారు. జిల్లాల్లో రీ సర్వే నిర్వహించాల్సిన మిగతా గ్రామాలలో త్వరితగతిన సర్వే పూర్తిచేసి భూహక్కు పత్రాల పంపిణీకి సిద్ధం చేయాలని చెప్పారు. మ్యుటేషన్లు పెండింగ్ లో ఉండకుండా సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె.రాజ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అదీప్ అంబులెన్స్ సర్వీసు ఎప్పుడో?



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ ప్రభుత్వ ఆసుపత్రికి పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ తన సొంత నిధులతో గత సంవత్సరం అంబులెన్స్ అందజేశారు. కానీ ఎటువంటి ఉపయోగము లేని ఈ అంబులెన్స్ ఇంతవరకూ ఏ ఒక్క రోగిని కూడా ఆస్పత్రికి తీసుకురాలేదని ప్రజలు, వైద్య సిబ్బంది అంటున్నారు. అంబులెన్స్ అందజేసి తన గొప్పను చాటుకున్నారు. ఇప్పుడు ఆ అంబులెన్స్ ఆస్పత్రిలో దిష్టిబొమ్మలా ఒక చెట్టు కింద వేలాడుతుంది. మండలంలో ఇంతమంది నాయకులు ఉన్నా కూడా తన నాయకుడు ఇచ్చిన అంబులెన్స్ ఎంత పనిచేస్తుంది అన్న విషయంపై దృష్టి సారించకపోవడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పరవాడ మండల ప్రజలపై ఎమ్మెల్యే కు ఇంత చిన్న చూపు యెలా !

# మనిషన్న వాడు భార్యాబిడ్డల పోషణ కోసం కూలి పనైనా చేయాలి: సుప్రీంకోర్టు



సుప్రీంకోర్టులో జస్టిస్ దినేశ్ మహేశ్వరి, బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఓ కుటుంబ వ్యవహారంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. విడిపోయిన భార్య, మైనర్ బిడ్డల భరణం నిమిత్తం భర్త కూలి పనైనా చేసి డబ్బు సంపాదించాలని బెంచ్ అభిప్రాయపడింది. అది అతడి ధర్మం అని స్పష్టం చేసింది. ఈ బాధ్యతల నుంచి అతడి తప్పించుకోజాలడని పేర్కొంది.

వ్యాపారం మూతపడినందున భార్యాబిడ్డలకు ఏమీ ఇవ్వలేనంటూ ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ధర్మాసనం పైవిధంగా వ్యాఖ్యానించింది. ఆ వ్యక్తి పిటిషన్ ను తిరస్కరించింది.

"శారీరకంగా ఎలాంటి లోపాలు లేనప్పుడు డబ్బు సంపాదించడం అనేది భర్త కర్తవ్యం. గతంలో ఫ్యామిలీ కోర్టు ముందుకు వచ్చిన ఈ కేసులో భర్త తన భార్యను, మైనర్ కుమారుడ్ని నిర్లక్ష్యం చేసినట్టు తెలుస్తోంది. ఆ వ్యక్తి పనిచేసి సంపాదించడానికి తగిన వనరులు ఉన్నాయని కోర్టు నమ్ముతోంది. కానీ భార్యాబిడ్డల పోషణలో అతడు విఫలమయ్యాడు" అంటూ ధర్మాసనం పేర్కొంది.

అంతేకాదు, ప్రతి నెలా భార్యకు రూ.10 వేలు, మైనర్ కుమారుడికి రూ.6 వేలు చొప్పున పోషణ నిమిత్తం ఇవ్వాలని ఆ వ్యక్తిని ఆదేశించింది. మెట్టినింటిని వదిలేసిన మహిళ తన చిన్న పిల్లలతో సొంతంగా జీవనం సాగించడానికి తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత భర్తపై ఉంటుందని పేర్కొంది.

# పంచామృత్ అభిషేక టికెట్ రేట్లు భారీగా పెంపు





చిత్తూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకంలో అభిషేకం ధరలను ఆలయ అధికారులు అమాంతం భారీగా పెంచేశారు. అయితే, భక్తుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే అమల్లోకి తీసుకొస్తామని చెబుతున్నారు. పెంచిన ధరలపై ఉభయదారులు తమ అభిప్రాయాలను చెప్పేందుకు గడువు కూడా ఇచ్చింది.

కాణిపాకం ఆలయంలో అభిషేకం టికెట్ ధరలు భారీగా పెరిగాయి. ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో స్వామివారి పంచామృత అభిషేకం టికెట్ ధరలను పెంచుతూ ఆలయ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆలయంలో పంచామృతాభిషేకం ధర ఏకంగా 7 రెట్లు పెంచారు.

ప్రస్తుతం పంచామృత అభిషేకం టికెట్ ధర రూ. 750 ఉంది. అయితే, 7 రేట్లు పెంచిన తర్వాత ఏకంగా ఈ టికెట్ ధర రూ. 5000లకు చేరుకుంది. కాగా, వరసిద్ధి ఆలయంలో ఇప్పటి వరకు ప్రతి రోజూ మూడు సార్లు పంచామృత అభిషేకం నిర్వహిస్తున్నారు.

ఇక నుంచి ఈ సేవ భక్తులకు ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు కూడా అందుబాటులో ఉంచనున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రత్యేక అభిషేకం టికెట్ ధరను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ పంచామృతాభిషేకం పెంచిన ధరలపై 15 రోజుల్లోగా తమ అభిప్రాయాలను ఉభయదారులను కోరింది.

# రాజకీయ లబ్ధి ఉన్నప్పుడే మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్పందిస్తారా?



శ్రీ సత్యసాయి జిల్లాలో టీడీపీ నేత వేధింపుల కారణంగా మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడిందంటూ ఏపీ మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో విజయవాడలో వినోద్ జైన్ వ్యవహారం జరిగినప్పుడే చంద్రబాబు టీడీపీ నేతలకు బుద్ధి చెప్పి ఉంటే ఇలాంటి ఘటన జరిగి ఉండేది కాదని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.

ఇలాంటి ఘటనల్లో చంద్రబాబు స్పందన సరిగాలేదని, చంద్రబాబు ఇటువంటి నేతలను వెనకేసుకురావడం వల్లే పదే పదే వేధింపుల ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ తరహా ఘటనలను మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుందని, కీచక టీడీపీ నేతలకు గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు.

అయితే, వాసిరెడ్డి పద్మ వ్యాఖ్యలపై టీడీపీ తెలుగు మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత స్పందించారు. మహిళా కమిషన్ ను రాజకీయ ప్రయోజనాల కోసం, రాజకీయ విమర్శల కోసం చైర్ పర్సన్ వాడుకుంటున్నారని మండిపడ్డారు.

"మహిళలను వేధించేది ఎవడైనా పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవాల్సిందే. అయితే ఇక్కడ ప్రజలకు అర్థంకాని విషయం ఏంటంటే.. రాజకీయ లబ్ధి ఉన్నప్పుడే మహిళా కమిషన్ చైర్ పర్సన్ స్పందిస్తారా? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో దాదాపుగా 40 వరకు అఘాయిత్యాలు జరిగాయి. పలు ఘటనల నిందితుల్లో వాలంటీర్లు ఉన్నారు, వైసీపీ నాయకులు ఉన్నారు. సామూహిక అత్యాచారం చేసి, హత్యలు చేసిన ఘటనలు ఉన్నాయి. ఇన్ని ఘటనల్లో నువ్వు ఎప్పుడు స్పందించావు?

మొన్నటికి మొన్న ఓ సీఐ ఒక మహిళను దారుణంగా కొడితే, ఇక్కడి మహిళా కమిషన్ సభ్యురాలు కూడా స్పందించింది... జాతీయ మహిళా కమిషన్ కేసు నమోదు చేయాలని స్పష్టం చేసింది. నువ్వు మాత్రం నోరు మెదపలేదు. అంటే ఎక్కడెక్కడ వైసీపీకి రాజకీయంగా ఉపయోగపడతావో, అక్కడ మాత్రం బయటకు వచ్చి రాజకీయ విమర్శలు చేయాలని నిర్ణయించుకున్నావా?

స్నేహలత అనే ఎస్సీ యువతిని చంపి, కిరాతకంగా కాల్చినప్పుడు, తేజస్విని అనే ఫార్మసీ విద్యార్థినిని గ్యాంగ్ రేప్ చేసినప్పుడు, ఒక మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన డర్టీ ఎంపీ గోరంట్ల మాధవ్ కేసు తెరపైకి వచ్చినప్పుడు తమరు ఎక్కడున్నారు?

కేవలం సత్యసాయి జిల్లా, ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన ఘటనలనే ఇక్కడ ప్రస్తావించాను. వీటిలో ఎప్పుడైనా, ఒక్కసారైనా నువ్వు స్పందించావా... ఒక్కసారి పరిశీలించి చూసుకో? వీళ్ళందరూ ఆడపిల్లలు కారా? ఈ స్త్రీల కోసం నీ కమిషన్ పనిచేయదా? మీకు మనస్సాక్షి ఉంటే ప్రశ్నించుకోండి. అందరు మహిళలను సమానంగా చూసి, సమన్యాయం చేయండి" అంటూ అనిత నిప్పులు చెరిగారు.

# థాయిలాండ్‌లో ప్రీస్కూల్ వద్ద కాల్పులు: 32 మందికి పైగా మృతి



థాయిలాండ్‌లోని ఓ ప్రీస్కూల్ వద్ద ఘోరం చోటు చేసుకొంది. ఓ దుండగుడు ప్రీస్కూల్ వద్ద కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఇప్పటి వరకు కనీసం 32 మంది మరణించినట్లు స్థానిక వార్తాపత్రికలు పేర్కొంటున్నాయి. మృతుల్లో అత్యధిక మంది చిన్నపిల్లలే. ఈ ఘటన దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఉన్న నాక్లాంగ్ జిల్లాలోని నాంగ్‌బు నాలంపూ ప్రావిన్స్‌లో చోటు చేసుకొంది. కాల్పులకు పాల్పడిన దుండగుడు తప్పించుకోవడంతో పోలీసులు అతడి కోసం వేట మొదలుపెట్టారు.

నిందితుడిని 34 ఏళ్ల పాన్య ఖమ్రాప్‌గా అనుమానిస్తున్నారు. అతడు మాజీ పోలీసు అధికారి. అతడిని ఏడాది కిందటే విధుల నుంచి తొలగించారు. అప్పట్లో అతడు మాదక ద్రవ్యాలు వాడినట్లు తేలడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నారు. వాస్తవానికి అతడు శుక్రవారం కోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంది. కాల్పులకు పాల్పడిన అనంతరం అతడు బ్యాంకాక్ రిజిస్ట్రేషన్ ఉన్న 4డోర్ వీగో పికప్ ట్రక్ ఎక్కి పారిపోయాడు.

సాధారణంగా థాయిలాండ్‌లో భారీ కాల్పుల ఘటనలు చాలా అరుదుగా చోటు చేసుకొంటాయి. చివరి సారిగా 2020లో నఖోమా రాట్చెస్మా నగరంలో ఓ సైనికుడు 21 మందిని కాల్చి చంపడంతోపాటు.. అనేక మంది పౌరులను గాయపర్చాడు.

# కూలడానికి సిద్ధంగా ఉన్న పోలారమ్మ ముఖద్వారం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస బైపాస్ రోడ్డు వద్ద ఉన్న పోలారమ్మ అమ్మవారి గుడి తాలూకా ముఖ ద్వారం కూలడానికి సిద్ధంగా ఉంది. అయితే పోలారమ్మ గుడి కి భక్తులు ఎక్కువగా ముఖద్వారం కిందనుంచి వెళ్ళాలి. ఎప్పుడు ఏక్షణం లో కూలిపోతుందో ననీ భక్తులు భయపడుతున్నారు. అయినా అధికారులు లో మాత్రం స్పందన కరువయ్యేను . ఎప్పుడూ ఏ అఘాయిత్యం జరుగుతుందోననీ స్థానికులు భయపడుతున్నారు. అసలే వర్షకాలం కావడంతో ఆ ఆర్చ్ ఎప్పుడు కూలుతుందోననీ భయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా పట్టించు కోవాలనీ భక్తులు, ప్రజలు కోరుతున్నారు.



# సరోగసి కేంద్రాలకు హెచ్చరిక

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అక్టోబర్ 1వ తేదీన నేషనల్ రిజిస్టర్ లో నమోదు చేసుకో నటువంటి ఏ.అర్.టి/ సరోగసి కేంద్రాలు మూసి వేయబడునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. హేమంత్ తెలియ చేశారు. నిర్దేశించిన రుసుమును చెల్లించని దరఖాస్తులు అంగీకరించబడవని, వారి సర్వీసులు వెంటనే నిలిపివేయాలని లేన్నట్లయితే వాటిని సీజ్ చేస్తామని చెప్పారు. నేషనల్ రిజిస్టర్ నుండి డౌన్లోడ్ చేసుకున్న దరఖాస్తులు ఈ నెల 10వ తేదీలోగా సమర్పించాలన్నారు. లేనట్లయితే సీజ్ చేస్తామని, గతంలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ కింద రిజిస్టరై ఇప్పుడు దరఖాస్తు చేయని ఏ.ఆర్.టి కేంద్రాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అయితే ఇటువంటి సెంటర్లకు నోటీసులు ఇచ్చి ఈ సి పి ఎన్ డి టి కింద మరల రిజిస్టర్ జిల్లా చేసుకోవచ్చునని చెప్పారు. ఏఆర్టీ కేంద్రాలను రద్దు చేయాలనుకుంటే జిల్లా అథారిటీ నుండి పర్మిషన్ తీసుకోవాలని, రాష్ట్ర కార్యాలయానికి తెలియజేయాలని ఆయన తెలిపారు.

## చినగదిలి బాబా ఆలయంలో వైభవంగా దీపారాధన

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు , చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో విజయదశమి వేడుకలు కనువిందుగా జరిగాయి. విజయదశమి పర్వదినాన షిరిడి సాయి బాబా పరమపదించిన దినం కావడం వలన ప్రతి ఏడాది ఈ ఆలయంలో దీపారాధన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 28వ అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని బాబా ఆలయం లో శ్రీ విజయ గణపతి అయ్యప్ప ట్రస్ట్ సభ్యులు ఏగిరెడ్డి శ్రీనివాస రావు దంపతులు మొదటి దీపాన్ని వెలిగించి ప్రారంభించారు.ఈ ట్రస్ట్ మరో సభ్యుడు నాగేశ్వర రావు దంపతులు దీపారాధన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుప్రభాత సేవ, అభిషేకాలు , బాబా సమాధి అయిన సందర్భంగా మౌన ప్రార్థనలు జరిపారు. చినగదిలి ,ఆరిలోవ పరిసర ప్రాంతాల నుండి విశేష సంఖ్యలో భక్తులు హాజరై9 వేల దీపాలను ప్రజ్వలించారు. ఆలయ పురోతులు నగేష్ శర్మ పోలమాంబ ఆలయప్రాంగణంలో హెూమం నిర్వహించారు.ఆలయ చైర్మన్ ట్రస్టీ వానపల్లి అప్పారావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. సాలూరు మునిసిపాలిటి 16వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురు వారం నిర్వహించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పక్షపాతి ప్రభుత్వం అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. అర్హత ఉంటే పథకాలు మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు. గడప గడపకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం నుండి కలిగిన లబ్ధిని వివరిస్తూ కర పత్రాలను ప్రజలకు ఉప ముఖ్యమంత్రి అందజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. పేదల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు ఆదుకుంటుందని, పేదలందరికీ ఇల్లు అందించాలనే సంకల్పంతో రాష్ట్రంలో లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ గృహాలను నిర్మించుకోవాలని, సొంత ఇంటికి యజమాని కావాలని ఆయన కోరారు. పేదలు విద్యకు దూరం కాకూడదు అని అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కార్యక్రమాలను ప్రవేశ పెట్టి ఎంత మంది పిల్లలు ఉన్న వారందరికీ ఈ కార్యక్రమాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివే వారికి విద్యా దీవెన క్రింద పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు వసతి కొరకు ఏడాదికి 20 వేల రూపాయల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్ పరిపాలనను కొనసాగిస్తున్నారని చెప్పారు. వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం, వై.ఎస్ ఆర్ చేయూత తదితర పథకాల క్రింద ఆర్థిక సహాయం జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సచివాలయం పరిధిలో మౌళిక సదుపాయాలు కల్పనకు రూ.20 లక్షలు చొప్పున మంజూరు జరిగిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడిమాంబ అమ్మవారి పండగ చాటింపు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** నాగావంశియు ల కుల దేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ చాటింపు కాళ్ళ వీధి చదున పట్టి నుండి అమ్మవారుబయలుదేరి స్థానిక పురవీదుల్ల తిరిగి అమ్మవారి చాటింపు చేసారు. ఆలయ ధర్మకర్త గాడు అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాళ్ళవీధి, నల్లివీధి, అప్పికొండ వీధి, కొంకి వీధి, గాడు వీధి, కృష్ణకోలనీ కుల పెద్దలు, యువకులు పాలుగోన్నారు. అమ్మవారి పండగ ఈ నెల 17 న తోలేలు, 18న అనుపు మహొత్సవములు ఘనంగా జరుగనునట్లు గాడు అప్పల నాయుడు తెలిపారు.

# జేఎన్‌టీయూకేలో జాతీయ స్థాయి కార్యక్రమం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం నుండి రెండు వారాల పాటు యూనివర్శిటీ సెనేట్ హాలు నందు జెఎన్‌టియుకె యూనివర్శిటీ గేమ్స్ & స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ (యుజిఎస్ఏ) ఆధ్వర్యంలో ఏఐసిటిఈ వారి సహకారంతో "ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెషనల్స్ కొరకు జాతీయ స్థాయిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం" నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత తెలిపారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని, గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డిఏఏ & యుజిఎస్ఏ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.సిహెచ్. సాయిబాబు, అతిథులుగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం. కృష్ణప్రసాద్, యుసిఇఎన్ ప్రిన్సిపాల్ ప్రొ.సిహెచ్.శ్రీనివాసరావు, అడ్వయిజరీ మెంబర్స్ అయిన ఎఫ్‌డిపి డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు, డిఏఏ ప్రొ.కెవిఎస్‌జి. మురళీకృష్ణ, యుజిఎస్ఏ మాజీ డైరెక్టర్ ప్రొ.జి.అబ్బయ్యలు పాల్గొంటారని ఎఫ్‌డిపి కో-ఆర్డినేటర్లు డా.జి.శ్యామ్‌కుమార్, డా.జి.పి.రాజు తెలియజేశారు.

రెండు వారాల పాటు జరిగే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి)లో జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొంటారని డా.జి.శ్యామ్‌కుమార్ తెలిపారు.

# పోలమాంబ ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): శ్రీశ్రీశ్రీ శంబర పోలమాంబ ఆలయం లో పూర్ణహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు దేవాదాయ శాఖకార్యనిర్వాహ్నాధికారి బి ఎల్ నగేష్ అన్నారు.ఈ మేరకు పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో పవిత్ర గొముఖి నది తీరమున భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవతగా వెలుగొందుతున్న పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగినవి. ఇందులో భాగంగా 5వ తేది విశేష హోమములు జరిగినవి . సాయంత్రం శమీ పూజ నిర్వహించారు . చదురుగుడి నుండి వణంగుడి వరకు భక్తులు ఊరేగింపుగా వెళ్లి వనం గుడి వద్ద ఉన్న జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షణ చేసి భక్తులు వారి వారి కోర్కెలును పత్రం పై వ్రాసి, పసుపుకొమ్మును చుట్టి జమ్మి చెట్టు కు కట్టిరి. తదుపరి గురువారం ఉదయం 7 గంటలకు అమ్మవారి ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పూడి దాలి నాయుడు , ధర్మకర్తలు అఖ్యాన హైమావతి, తీళ్ళ పద్మ , పుర్రు చిన్నారావు, గ్రామ పెద్దలు వందలాది మంది భక్తులు పాల్గొనిరి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి ఎల్ నగేష్ సంపూర్ణ పర్యవేక్షణలో ఈ శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. విజయనగరం వాస్తవ్యులు కె.శ్రావణ్ కుమార్ పండితుల వారిచే అత్యంత వైభవోపేతంగా జరిగినందుకు భక్తులు చాలా ఆనంద వ్యక్తం చేసిరి. పూర్ణాహుతి అనంతరం వేద ఆశీర్వచనాలు ఋత్విక్ సంభావన అనంతరం ప్రసాద జరిగినది . ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రి మహోత్సవములు జరిగినందుకు భక్తులు చాలా ఆనందం వ్యక్తం చేసేరి.

# మూడు నెలల్లో రెండు రెట్ల వృద్ధిని నమోదు చేసిన షాప్సీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 50%కు పైగా వినియోగదారులు టియర్ 3o ప్రాంతాల్కెనటువంటి బిలాస్‌పూర్, బంకుర, గయ, కర్నాల్, ముజాఫర్‌పూర్, మెడ్నిపూర్ ల నుంచి ఉన్నారు

ఈ ప్లాట్‌ఫామ్ దాదాపు ఏడు రెట్ల వృద్ధిని డిమాండ్ పరంగా చీరలు, కుర్తీలు ,లిప్‌స్టిక్, ఆభరణాల సెట్స్ పై ద బిగ్ బిలియన్ డేస్ 2022 సమయంలో నమోదుచేసింది

బెంగళూరు, అక్టోబర్ 04,2022 : భారతదేశంలో అత్యధిక వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్‌వాల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో ఒకట్కెన షాప్సీ, ఇటీవల ముగిసిన తొమ్మిదవ ఎడిషన్ ద బిగ్ బిలియన్ డేస్ (టీబీబీడీ) లో పాల్గొనడంతో పాటుగా వినియోగదారుల నుంచి అపూర్వ ఆదరణ సొంతం చేసుకుంది. ఈ పండుగ సీజన్‌లో షాప్సీపై వినియోగదారులు గత టీబీబీడీ తో పోలిస్తే ఆరు రెట్లు వృద్ధి చెందారు. టియర్2 మరియు టియర్ 3 నగరాల నుంచి అపూర్వమైన వృద్ధి నమోదు అయింది. ఈ ప్లాట్‌ఫామ్ గమనించిన దాని ప్రకారం భారత్ నుంచి అత్యధికంగా వినియోగదారులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా స్థానిక విక్రేతలు, బ్రాండ్లు ఏకతాటిపైకి రావడంతో పాటుగా లక్షలాది మంది వినియోగదారులకు తగిన సేవలను అందించారు.

ఈ పండుగ సీజన్‌లో, షాప్సీ కొత్తగా రికమెండేషన్ ఇంజిన్‌ను వినియోగదారుల ప్రాధాన్యతకనుగుణంగా పరిచయం చేసింది. ఇది వినియోగదారులకు తమ ఆసక్తులకు తగిన ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో సహాయపడుతుంది. ఈ కారణంగానే ఈ ప్లాట్‌ఫామ్‌పై 2. 5 రెట్లు అధికంగా యూనిట్లు విక్రయించబడ్డాయి. స్పష్టమైన వ్యక్తిగతీకరణ మొదలు విస్తృత శ్రేణి ఎంపికల వరకూ, ప్రతి షాపర్‌కూ కస్టమైజ్డ్ పరిష్కారాలను షాప్సీ అందిస్తుంది. నేడు, 50%కు పైగా వినియోగదారులు మొట్టమొదటిసారి ఈ-కామర్స్ కొనుగోలు దారులుగా మారడంతో పాటుగా వీరిలో సగం మంది టియర్ 3 + మార్కెట్‌లు అయిన బిలాస్‌పూర్, బంకుర, గయ, కర్నాల్, ముజాఫర్‌పూర్, మెడ్నిపూర్ నుంచి ఉన్నారు.

# లంపిస్కిన్ వ్యాధిపై ఆందోళన వద్దు



విజయనగరం: జిల్లాలో లంపిస్కిన్ వ్యాధి ప్రభావం సాధారణ స్థాయిలోనే ఉందని, దీనిపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పశు సంవర్ధక శాఖ జేడీ వై.వి. రమణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశాల మేరకు గురువారం భోగాపురం మండలం కవులవాడ పరిధిలోని మరడపాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ అధికారులు, ఇతర వైద్య సిబ్బంది పర్యటించారు. పశువులకు టీకాలు వేసి అవసరమైన మందులు అందజేశారు. అనుమానిత వ్యాధుల కారణంగా మృతి చెందిన పశువులను పరిశీలించారు. ఇటీవల కాలంలో పశువులను బలికొంటున్న లంపిస్కిన్ వ్యాధిపై ఆందోళన చెందుతున్న రైతులకు ఈ సందర్భంగా అధికారులు, వైద్య సిబ్బంది ధైర్యం చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో లంపిస్కిన్ ప్రభావం సాధారణ స్థితిలోనే ఉందని, వాతావరణ పరిస్థితుల కారణంగా మృతులు సంభవిస్తున్నాయని జేడీ స్పష్టం చేశారు.

ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాల్లో చనిపోయిన పశువుల మృతికి కారణాలను తెలుసుకునేందుకు భోపాల్ లోని ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. సంబంధిత ల్యాబ్ ఇచ్చిన నివేదికల ఆధారంగా జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. పశువుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు సుమారు 16 గ్రామాల నుంచి శాంపిల్స్ సేకరించామని స్పష్టం చేశారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలు రావాల్సి ఉందని చెప్పారు. అలాగే పశువులకు వేసేందుకు గాను 1.50 లక్షల గోట్ పాక్స్ డోసులు అందుబాటులో ఉంచామని ఇప్పటికే 1.20 లక్షల డోసులను పశువులకు వేశామని వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని వ్యాక్సిన్లను తీసుకొస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నామని, నిరంతరం వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. సరిపడా సిబ్బంది, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**పాలు తాగటం ద్వారా వ్యాప్తి చెందదు**

ఈ వ్యాధి సోకిన పశువుల నుంచి లభించే పాలను తాగటం ద్వారా ఎలాంటి ఇబ్బందీ ఉండదని పశు సంవర్ధక శాఖ జేడీ స్పష్టం చేశారు. లంపిస్కిన్ అనేది జునోటిక్ వ్యాధి కాదని.. ఇది పశువుల నుంచి మనుషులకు సోకదని పేర్కొన్నారు. పాలను తీసుకోవటంలో ఎలాంటి భయాందోళన చెందవద్దని సూచించారు.

**బయట ప్రాంతాల పశువులను కొనొద్దు..**

పశువులను బయట ప్రాంతాలకు తీసుకెళ్లవద్దని.. బయట ప్రాంతాల నుంచి కొనుగోలు చేయవద్దని పశు సంవర్ధక శాఖ జేడీ వై.వి. రమణ ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభావం తగ్గే వరకు సంతల్లో పశువులను విక్రయించటం, కొనుగోలు చేయకపోవటం మంచిదని పేర్కొన్నారు.

# గిరి పుత్రులు అంటే వైయస్సార్ కు అమితమైన ప్రేమ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దివంగతమహానేత ఆశయాలు చెక్కు చెదరకుండా అంతకు మించి అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ నిరంతరము డాక్టర్ వైయస్ఆర్ ఆశీర్వాదాలు పొందుతూ సపరిపాలన,సమ అభివృద్ధి చేస్తున్నా మన నవ యువ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, వారి నాయకత్వములో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేస్తున్నప్పుడు ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు .మా జగన్ అన్న ప్రభుత్వం మా ఇంటికి వచ్చింది. మా కష్టసుఖాలు తెలుసుకుంటుంది. మాకు న్యాయం జరుగుతుంది. అనే దృఢ సంకల్పంతో మేము చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నాము. అని చక్కని చిరునవ్వుతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారన్నారు .

దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ లో శివారు గ్రామాలు బల్లిపురం,వీరభద్రునిపేట, సమ్మెద గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులుబూడి ముత్యాల నాయుడు దేవరాపల్లి విచ్చేసి ముందుగా అభయ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వములో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి పేద ప్రజలు గుండె చప్పుడు ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వములో వారి ప్రభుత్వంలో ఈ గ్రామానికి ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో మొన్న ప్రారంభం చేస్తూ, ఈ రోజు తామరబ్బ గ్రామంలో నాడు-నేడు లో ఆధునీకరణ పనులు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలు ప్రారంభం చేస్తూ ఇంకా కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతూ పూర్తి దశలో ఉన్నాయి అని తెలియజేసారు. ఇంకా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసరంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు కోరకు మరో ఇరవై లక్షలు రూపాయలు, జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందిచుటకు దాదాపుగా రెండు పంచాయతీలకు మూడు కోట్ల ముప్పై లక్షల రూపాయలు నిధులు మంజూరుచేసి తక్షణం పనులు జరిపించడానికి సంబంధిత అధికార్లు కు అదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రతి సమస్యను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వములో వారి ద్వారా పరిష్కారం చూపుతాము అని ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు, పరిపాలన, సౌలభ్యం అందించడమే ధ్యేయంగా ప్రణాళికా పెట్టుకొని తగిన భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల జెడ్పీటీసీ కర్రి సత్యం ,దేవరాపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు మండల , గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజాపోరుతో వైసీపీ ప్రభుత్వానికి వణుకు: కురసా



పాడేరు, (విశాఖ సమాచారమ్): భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో నిర్వహించిన ప్రజాపోరు సభలతో రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు ప్రారంభమైందని భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రెండు వారాలుగా రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజాపోరు వీధి సభలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ప్రజాపోరు సభలు ఆదివారంతో పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కురుసా ఉమామహేశ్వరరావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో నిర్వహించిన ప్రజాపోరు సభలకు మద్దతిచ్చిన ప్రజలకు ముందుగా కురుసా ఉమామహేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపోరు సభల ద్వారా వైకాపా ప్రభుత్వం 3 ఏళ్లుగా రాష్ట్రంలో చేస్తున్న అవినీతి, అరాచక, అసమర్థ, ప్రజావ్యతిరేక పాలనను భాజపా క్షేత్రస్థాయిలో నిలదీసిందన్నారు. కుటుంబ, కుల రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా భాజపా పోరు సల్పిందన్నారు. 25 పార్లమెంటు నియోజకవర్గాల్లోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగిన ప్రజాపోరు సభల్లో మొత్తం 7 వేల సభలు జరిగాయని అన్నారు. ఈ సభలకు ప్రజల నుంచి భారీ ఆదరణ లభించిందని చెప్పారు. నిరుద్యోగులు సభలకు విశేషంగా తరలివచ్చి తమ గోడును భాజపా నాయకుల ముందు వెళ్లబోసుకున్నారన్నారు.

ఈ ప్రజాపోరు సభల ద్వారా వివిధ వర్గాలకు చెందిన అన్యాయం, సమస్యలను భాజపా గుర్తించడం జరిగిందన్నారు.

రైతాంగానికి గిట్టుబాటుధర కల్పించకపోవడంతో పాటు, పంటల బీమా సకాలంలో చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. పేదలకు 25 లక్షల ఇళ్లిస్తే వాటిని కట్టే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేదు. ఇక నిర్మించిన ఇళ్లను ఇవ్వడం లేదని లబ్ధిదారులు ఆగ్రహంతో ఉన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అదుపుచేయకపోవడం, పన్నులు పెంచడంతో ఆర్థిక భారం పడి ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉద్యోగాల భర్తీ జరగక, స్వయం ఉపాధికి అవకాశాలు ఇవ్వక యువత మండిపడుతున్నారు. స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వక, కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించడంతో గ్రామీణాభివృద్ధి జరగక స్థానిక సంస్థలు సమస్యల పాలయ్యాయి. అవసరాల కోసం దరఖాస్తులు చేసినా జీపీఎఫ్ నుంచి డబ్బు ఇవ్వకపోవడం, పాత పెన్షన్ విధానం అమలు హామీని నెరవేర్చకపోవడంతో ప్రభుత్వోద్యోగులు కోపంతో ఉన్నారు. ప్రజాపోరు సభల్లో వెల్లువెత్తిన ప్రజాగ్రహ మంటల సెగ ప్రభుత్వానికి తగిలింది. ప్రజల నుంచి లభించిన ఈ అద్వితీయ మద్దతుతో భాజపా ప్రజల తరుపున నిరంతరం ఉద్యమమిస్తామని విష్ణువర్ధనరెడ్డి హామీ ఇచ్చారు. ప్రజాపోరు సభలు నిర్వహించేలా అవకాశం కల్పించిన భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోమువీర్రాజు రాష్ట్ర ప్రజా పోరు ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి కి, రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాపోరు సభల్లో పాల్గొని విజయవంతం చేసిన భాజపా నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కాకినాడ సముద్రతీరంలో ప్రభుత్వ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయండి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ సముద్రతీరం లో కుంభాభిషేకం గుడి వద్ద వున్న ఫిష్ మార్కెట్ ను నగర పాలక సంస్థ నిర్వాహణ చేయాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. తీర ప్రాంత మత్స్యకార పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కృతిక్ శుక్లా ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ వందేళ్ల కాలం పై నుండి వున్న ఇక్కడి ఫిష్ మార్కెట్ ప్రదేశం కార్పోరేషన్ పరిధిలో వుందని పేర్కొన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రతి ఏటా ప్రయివేటు పాటగా పెట్టుకుని ప్రతి వెయ్యి రూపాయల మత్స్య సంపద కొనుగోలుపై వంద రూపాయల జేబు కలెక్షన్ గా పాటదారుని అదనపు కలెక్షన్ జరుగుతోందన్నారు.

రోజుకు రు.50 లక్షల నుండి కోట్ల రూపాయ ల్లో మత్స్య సంపద అమ్మకం కొనుగోళ్లు జరుగుతున్న మార్కెట్ కార్పోరేషన్ నిర్వహణ లోకి తీసుకు రాక పోవడం వలన అసాంఘిక వ్యవస్థలు రాజ్యాంగ విరుద్ధంగా ఏర్పడుతున్నాయన్నారు. ఇక్కడి మార్కెట్ లో షెల్టర్లు పార్కింగ్ స్టాండ్ త్రాగు నీరు వసతి టాయ్ లెట్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటివి అందుబాటులో లేవన్నారు. కార్పోరేషన్ పరిధిలోని మున్సిపల్ మార్కెట్ల వలె నిర్వహ ణకు తీసుకురావడం వలన నగర పాలక సంస్థ కు ఆదాయం పెరుగుతుందన్నారు. అభివృద్ధి జరుగుతుం దని పేర్కొన్నారు. ఫిష్ మార్కెట్ ఆదాయంతో అక్కడి 3 మత్స్యకార ప్రాంతాల ప్రగతికి ఆదాయ వనరులు వెచ్చించాలని

కోరారు. దాదాపుగా 10గ్రామాల నుండి సముద్ర మత్స్యకార సంపద అమ్మకాలు ఇక్కడ జరుగుతా యన్నారు. ఏడాదిలో సుమారు వంద రోజులు రు.50కోట్ల రూపాయల అమ్మకాలు కొనుగోళ్లు జరుగుతున్న ఫిష్ మార్కెట్ ను ప్రభుత్వ పరిధికి తెచ్చి పారిశుధ్య సాకర్యాల కల్పనతో పర్యావరణ పరిరక్షణ టీ అభివృద్ధి చేయాలని వినతిపత్రం లో తెలియ జేశారు. సముద్ర తీర మత్స్యకార పరిరక్షణ కమిటీ కార్యదర్శి మోసా ఏసేబు చోడిపిల్లి దొర గోవిందు వాసుపిల్లి తాతీలు పేర్ల సింహాద్రి వాసుపిల్లి కోటేశ్వర రావు గరికినమేరీ మల్లె రత్నం మైలపిల్లి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఫిష్ మార్కెట్ లో సమావేశం నిరసన ప్రదర్శన చేపట్టి వినతి అందజేశారు.

# మహిళా వ్యాపారవేత్తల వస్తు, వస్త్ర ప్రదర్శనలో రూ. కోటికి పైగా విలువైన అమ్మకాలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నాబార్డు, వివిధ బ్యాంకుల ఆర్థిక సహకారంతో డీఆర్‌డీఏ, మెప్మాల ఆధ్వర్యంలో చేనేత కార్మికులు, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ ట్రేడ్ ఫేర్‌లో రూ. కోటికిపైగా విలువైన అమ్మకాలు జరిగినట్లు డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 23న కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా చేతుల మీదుగా 100కు పైగా స్టాళ్లతో ప్రారంభమైన ఎగ్జిబిషన్ 13 రోజుల పాటు విజయవంతంగా కొనసాగి ఈ నెల 5వ తేదీతో ముగిసిందని వెల్లడించారు. మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహించేందుకు చక్కటి అవకాశం కల్పించిన జిల్లా యంత్రాంగానికి, ఆదరించిన ప్రజలకు స్టాళ్ల నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటూ విజ్ఞప్తి చేశారన్నారు. కోవిడ్ కారణంగా దెబ్బతిన్న చేనేత రంగం, చిన్నవ్యాపారాలు చేసుకునే డ్వాక్రా మహిళల ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు కోవిడ్ తర్వాత రాష్ట్రంలోనే తొలిసారిగా కాకినాడలో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసినట్లు శ్రీరమణి వెల్లడించారు.

# ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సాధారణ ఎన్నికలు, శాసన మండలి ఎన్నికల కు సంబంధించి ఓటర్ల జాబితా లో అర్హులైన ప్రతి ఒక్క ఓటరు నమోదయ్యేలా రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఓటర్ల జాబితా తయారీ విషయమై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నవంబర్ 19వ తేదీ నాటికి బూత్ లెవెల్ అధికారులకు ఓటర్ నమోదు దరఖాస్తు ఇవ్వాలన్నారు. డిసెంబర్ 26 నాటికి క్షుణ్ణంగా దర్యాప్తు చేసి తుది జాబితా సిద్ధం చేస్తారన్నారు. జనవరి 5వ తేదీ నాటికి తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల సంఖ్య పెరగటం లేదని యథాతథంగా ఉంటుందని చెప్పారు. మూడు పోలింగ్ కేంద్రాలు మాడుగుల లో (175 నెంబర్) ఒకటి లంక వాని పాలెం ఎంపీపీ స్కూల్ భవనం పాడై నందున పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రానికి, అనకాపల్లి నియోజకవర్గంలో( 195, 196) 2 భవనాలు కళ్యాణ మండపం లో ఉన్న రెండింటినీ జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూల్ కస్పా వీధిలోనికి మార్చడం జరిగిందని చెప్పారు. బూత్ లెవల్ ఏజెంట్లను నియమించడానికి జిల్లాలో ఒక పార్టీ ప్రతినిధి కి పార్టీ రాష్ట్ర స్థాయి నుండి ఆథరైజేషన్ ఇవ్వాలన్నారు.

ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో గల 6 జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు కూడా ఓటర్ల జాబితా తయారు చేస్తున్నట్లు తెలిపారు. 10 o2o3 పూర్తి చేసిన వారు ఎవరైనా ఈ ఎన్నికల్లో ఓటింగ్ కు అర్హులేనని చెప్పారు. ఈ జాబితా తయారీకి కూడా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎక్కువ మంది ఓటర్లు నమోదు లక్ష్యంగా పెట్టుకున్నామని అయితే మూకుమ్మడి దరఖాస్తులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు.సమావేశంలో పి. నరసింగరావు, (వైసిపి,) బొలిశెట్టి శ్రీనివాసరావు (తెలుగుదేశం), గంటా శ్రీరామ్ (సిపిఐ ఎం) టి.రమణ (కాంగ్రెస్) డి. పరమేశ్వరరావు, వీ.రమేష్ (బిజెపి), వై ఎన్ భద్రం (సిపిఐ), కొణతాల హరనాథ బాబు (ఆమ్ ఆద్మీ పార్టీ) ప్రతినిధులు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ దుర్గ కొండపై అమ్మవారి ఆలయానికి రేకుల షెడ్డు.

## శంకుస్థాపన చేసిన ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, సూర్య కుమారి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దసరా శరన్నవరాత్రుత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ కళ్యాణదుర్గ కొండపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు సూర్య కుమారి చేతుల మీదుగా రేకుల షెడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ముత్యాల వెంకటేశ్వర రావు సూర్య కుమారి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముత్యాల వెంకటేశ్వర సూర్య కుమారి దంపతులను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎడ్ల త్రినాధరావు, బోయిన రమణాజీ,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లను సిద్ధం చేయండి : జమ్మాన



**విజయనగరం:** డిసెంబర్ 21 వ తారీఖు నాటికి లక్షా యాభై వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులు కు అందించాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలి దీనిలో భాగముగా విజయనగరం మునిసిపల్ కార్పొరేషన్ మరియు సాలూరు మున్సిపాలిటీ లలో 5000 గృహాలు ప్రారంభోత్సవము నకు అందజేయాలి.

నేడు టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ విజయనగరం జిల్లాలో పర్యటనలో భాగంగా అంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ మరియు విజయనగరం శాసన సభ్యులు గౌరవ.శ్రీ.కోలగట్ల వీరభద్రస్వామి గారిని, మరియు జిల్లా పరిషత్ ఛైర్మెన్ గౌరవ. శ్రీ.మజ్జి శ్రీనివాసరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో ఘనముగా సత్కరించడం జరిగింది.??

తదుపరి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తము మీద అక్టోబర్ మరియు డిసెంబర్ నెలాఖరు 2022 నాటికి వివిధ కార్పొరేషన్లు మరియు మునిసిపాలిటీ లలో సుమారుగా 1.50 లక్షల టిడ్కో గృహ ప్రవేశాలకు సంబంధించి చేయబోతున్నటువంటి ముందస్తు కార్యాచరణను గురుంచి గౌరవ సభ్యులతో వివరముగా చర్చించడం జరిగింది.

రాజాం టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ కు సంబంధించి అప్రోచ్ రోడ్ విషయమై జిల్లా పరిషత్ ఛైర్మెన్ వారితో కూలంకషంగా చర్చించడం జరిగింది.

సోనియానగర్ లో నిర్మాణం జరుగుతున్నటువంటి 1120 టిడ్కో ఇళ్లకు సంబంధించి మరియు సారిపల్లి లో 2880 ఇళ్ళ నిర్మాణం యొక్క (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతినీ సంభందిత ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ (సిఫున్, విల్కో మరియు వి.ఎన్.సి) సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు మరియు ఏజేన్సీ సిబ్బందికి తెలియజేయటం జరిగింది.

ఇప్పటికే రాష్టంలో గత మూడు నెలల్లో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇప్పటికే ఏభై వేలు గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ అక్టోబర్, నవంబర్ డిసెంబర్ నెలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశించడమైనది.

అదే విధముగా లబ్ధిదారులకు ఋణాల మంజూరు కల్పించే విషయములో మెప్మా డిపార్ట్మెంట్ అధికారులు మరియు టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ.నరసింహ మూర్తి గారు,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.జ్యోతి గారు, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.బాలకృష్ణ గారు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌తో పాటు 79 పతకాలు సాధించిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ఓవరల్ ఛాంపియన్‌షిప్‌తో పాటు 79 పతకాలు సాధించిన క్రీడాకారులకు కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అభినందనలు తెలిపారు. గత నెల 29వ తేదీ నుంచి ఈనెల 2వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలోని ఏసీ సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన 4వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీం ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిందని.. మొత్తం13 జిల్లాల నుంచి 1,250 మంది క్రీడాకారులు సబ్ జూనియర్, క్యాడిట్, జూనియర్, సీనియర్ విభాగాల్లో పాల్గొన్నట్లు న్యూ ఏపీటీఏ కోశాధికారి, జిల్లా కార్యదర్శి బి.అర్జున్‌రావు తెలిపారు. ఈ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆటగాళ్లు 30 స్వర్ణ, 23 రజత, 26 కాంస్య పతకాలు మొత్తం 79 పతకాలు సాధించడంతోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టీం ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులు, కోచ్‌లను గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఇన్ని పతకాలు రావడానికి కారణమైన కోచ్ బి.అర్జునరావును కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులకు న్యూ ఏపీ తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ అచ్యుత్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కోచ్‌లు డీఎన్ సత్యనారాయణమూర్తి, ఎన్.తులసి, బి.అభిషేక్, బి.అఖిల, పి.త్రిమూర్తులు, నేషనల్ రిఫరీలు డి.సత్తిబాబు, సీహెచ్ సాయితరుణ్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి


కమిషనర్ పి. రాజాబాబు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని కొండవాలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా వుండాలని జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నగరంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడుతున్నందున కొండవాలు ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు ఎదురైన యెడల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా 0891-2869106కు తెలియపరచాలని కమిషనర్ తెలిపారు. జివిఎంసి అధికారులు, సిబ్బంది నగరంలో ఉండి ఎటువంటి విపత్తులైనను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే ముందస్తు చర్యగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంత ప్రజలు, కొండవాలు ప్రాంత ప్రజలను కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. గెడ్డలు, కాలువలు, లోతట్టు ప్రాంతాలు వరద సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# అనకాపల్లి జిల్లాలో రేషన్ కార్డుదారులపై వివక్ష

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాతీయ ఆహార భద్రత చట్టం-2013 అమల్లో భాగంగా అనకాపల్లి జిల్లా రేషన్ (బియ్యం) కార్డుదారులకు బలవర్ధకమైన ఫోర్టిఫైడ్ (పోషక) బియ్యాన్ని తక్షణం పంపిణీ చేయాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి పంపిన వినతిపత్రంలోని వివరాలను గురువారం ఆయన పత్రికలకు విడుదల చేశారు. జిల్లాను అనుకుని ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఏప్రిల్ నుంచి, విశాఖపట్నం జిల్లాలో జూన్ నుంచి రేషన్ కార్డుదారులకు పోషక బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తుండగా రెండు జిల్లాలకు మధ్యలో ఉన్న అనకాపల్లి జిల్లాలోని రేషన్ కార్డుదారులకు మాత్రం సార్టెక్స్ బియ్యం సరఫరా చేస్తుండడం ఆక్షేపనీయమన్నారు. జిల్లా రేషన్ కార్డుదారులపట్ల చులకనగా వ్యవహరించడం, వివక్ష చూపడం ప్రభుత్వానికి, పాలకులకు తగదన్నారు. ఓట్లు వేసి గెలిపించుకున్న 'స్థానిక' ప్రజాప్రతినిధులు అదే విధంగా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.

గతంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో గ్రామీణ జిల్లాకు ప్రధాన కేంద్రంగా నిలిచిన అనకాపల్లి ... జిల్లాగా ఏర్పాటయ్యాక పేదోళ్ల ఏం పాపం చేశారని పోషక బియ్యం పంపిణీ చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. జిల్లాలోని 24 మండలాల్లోని 5,40,036 బియ్యం, అన్నపూర్ణ, అంత్యోదయ అన్నయోజన కార్డుదారుల హక్కులకు భంగం కల్గిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం 1,069 రేషన్ డిపోలు, 374 మొబైల్ వాహనాల ద్వారా పోషక బియ్యం కాకుండా 7,995.027 మెట్రిక్ టన్నులు సార్టెక్స్ బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. అందరికీ పోషక బియ్యం పంపిణీ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా బియ్యం కార్డుదారులందరికీ జాతీయ ఆహార భద్రత చట్టం-2013 ప్రకారం బలవర్ధకమైన పోషక బియ్యంను పంపిణీ చేయాలని కాండ్రేగుల వెంకటరమణ కోరారు. పౌష్టికాహారం ద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం నలభై ఏడో రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వాల ప్రాథమిక విధి అని తొమ్మిదేళ్ల క్రితం సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు, సురక్షితమైన ఆహారం పొందడం జీవించే హక్కులో అంతర్భాగమని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. ఈ విషయమై సీఎం, రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, కమిషనర్లకు కూడా వినతిపత్రాలు పంపామని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ తెలిపారు.

# వేకువజామునే జోరు వానలో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరిసీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, పాడేరు మండలము, లగిశపల్లి సచివాలయం, వంజంగి పంచాయతీ, దొడ్డిపల్లి, బొర్రా మామిడి గ్రామంలో ఘనస్వాగతం పలికిన లిదొడ్డిపల్లిలి గ్రామస్థులు ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పధకాలు అందుతున్నాయ లేదా అభివృద్ధి ఎలా ఉంది అన్ని అడిగి తెలుసుకున పాడేరు శాసనసభ్యులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో సంప్రదించి ఖచ్చితంగా నెరవేరుస్తా అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి 168 గడపకు సందర్శించిన ఎమ్మెల్యే ప్రతి గడపకు జయహో జగన్ అన్న అనే నినాదంతో ఆదివాసీ గొంతు వినిపిస్తున్నారనీ అన్నారు. రానున్న ఎన్నికల్లో 2024 మళ్ళీ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి జగన్ అన్న ను ముఖ్య మంత్రి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొంజుబబు, జిల్లా వ్యసాయ సలహా మండలి అద్యక్షులు సరస్వతి, ఎంపిటిసి రామకృష్ణ పాత్రుడు, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, వార్డ్ మెంబర్ రాజారావు, మాజీ సర్పంచ్ కన్నపాత్రుడు, కోడా సుశీల, సింహాచలం, అధికారులు, అనదికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications,
VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,